జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

సంపుటి 4 సంచిక 52 | హైదరాబాద్, డిసెంబర్ 11 శుక్రవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

# సెంట్రల్ విస్టాకు మోదీ శంకుస్థాపన



న్యూఢిల్లీ, డిసెంబరు 10 : కొత్త పార్లమెంట్ భవన నిర్మాణానికి ప్రధాని మోదీ ఇవాళ శంకుస్థాపన చేశారు. మధ్యాహ్నం 12.50 నిమిషాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రాలు చదివారు. భూమాత, కూర్మ, వరహారూప, నవగ్రహ, నవరత్న భరిత శిల పూజలు నిర్వహించారు. నవ కలశ స్థాపన తర్వాత శంకుస్థాపన చేశారు. ప్రధాని మోదీ పేరిట పండితులు భూ పూజలు నిర్వహించారు. 971 కోట్ల ఖర్చుతో సెంట్రల్ విస్టా కొత్త పార్లమెంట్ కార్యాలయాన్ని నిర్మించనున్నారు. 2022, ఆగస్టు 15 నాటికి ఇది పూర్తి కానున్నది. టాటా సంస్థకు నిర్మాణ పనులను అప్పగించారు. ఇవాళ జరిగిన భూమిపూజ, శంకుస్థాన కార్యక్రమానికి రతన్ టాటా హాజరయ్యారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా బహుళ మత గురువులతో ప్రార్థనలు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న పాత పార్లమెంట్ భవనంకు నిర్మాణ పనులను 1921లో ప్రారంభించారు. ఆరేళ్ల తర్వాత.. 1927లో ఆ భవన నిర్మాణం పూర్తి అయ్యింది. (మిగతా 3లో..)

# సిద్దిపేటకు కేసీఆర్ వరాల జల్లు



సిద్దిపేట,డిసెంబరు 10 : సిద్దిపేట జిల్లాపై సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. జిల్లా పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల అనంతరం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొని మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందిస్తూ సిద్దిపేటపై సీఎం వరాల జల్లు కురిపించారు.

రూ. 100 కోట్ల రంగనాయకసాగర్ అభివృద్ధి..

తెలంగాణకే ఒక అందమైన, సుందర స్పాట్‌గా రంగనాయక్‌సాగర్ తయారు కావాలని సీఎం అన్నారు. నీళ్ల మధ్యలో 65 ఎకరాల జాగా ఉంది. గొప్ప పర్యాటక ప్రాంతంగా తయారు అయితది. ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లు, డెస్టినేషన్ వెడ్డింగ్స్, అద్భుతమైన స్టార్ హెూటళ్లతోని ఇక్కడ చాలా అద్భుతమైన కార్యక్రమాలు జరగాలన్నారు. నాయకుడు(హరీశ్‌రావు) చాలా గట్టోడు ఉన్నాడు కాబట్టి దాన్ని సాధిస్తాడు. ఇందులో అనుమానం అవసరం లేదన్నారు. రంగనాయకసాగర్ అభివృద్ధి కోసం రూ. 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం తెలిపారు.

ఇరుకోడు లిఫ్ట్ పేరుతో మిగిలిన గ్రామాలకు నీళ్లు..

మూడు నియోజకవర్గాల్లో మిషన్ భగీరథ కింద కొన్ని గ్రామాలు మిగిలాయి అన్ని సీఎం మల్లన్నసాగర్ దగ్గర లిఫ్ట్ పెడితే ఈ గ్రామాలు కూడా కవర్ అవుతాయన్నారు. సిద్దిపేట మండలంలో గుస్సాపూర్, ఇరుకోడు, తోర్నాల, వెంకటాపూర్, గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండలంలోని (మిగతా 3లో..)

# నడ్డా కాన్వాయ్‌పై రాళ్ల దాడి



కోల్‌కతా,డిసెంబరు 10 : బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు పశ్చిమబెంగాల్‌లో నిరసన సెగ తగిలింది. ఆయన కాన్వాయ్‌పై ఆందోళనకారులు రాళ్లు, ఇటుకలతో దాడికి పాల్పడ్డారు. నడ్డాతోపాటు పశ్చిమబెంగాల్ బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జి కైలాష్ విజయవర్గీయ, స్థానిక బీజేపీ నేత ముకుల్ రాయ్ వాహనాలపై కూడా ఆందోళనకారులు దాడి చేశారు. అదేవిధంగా కాన్వాయ్ వెంట బైకులపై వెళ్తున్న బీజేపీ కార్యకర్తలపై కూడా ఆందోళనకారులు రాళ్లు విసిరారు. దారి వెంట బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించేశారు. బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.కాగా, ఈ దాడిలో విజయవర్గీయతోపాటు పలువురు కార్యకర్తలకు కూడా గాయాలయ్యాయి. నడ్డా కాన్వాయ్‌లోని అన్ని వాహనాల అద్దాలు పగిలిపోయాయి. మరో ఆరు నెలల్లో పశ్చిమబెంగాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో ప్రచార ఏర్పాట్లపై చర్చించడం కోసం నడ్డా బెంగాల్ పర్యటనకు వచ్చారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం 24 పరగణాల జిల్లాలోని డైమండ్ హార్బర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభకు వెళ్తుండగా.. రోడ్డును బ్లాక్ చేసిన ఆందోళనకారులు నడ్డా కాన్వాయ్‌పై దాడికి పాల్పడ్డారు. డైమండ్ హార్బర్ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జి మేనల్లుడు అభిషేక్ బెనర్జి సొంత నియోజకవర్గం కావడంతో ఆయనే ఈ దాడి చేయించాడని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. తృణమూల్ గూండాగిరికి కాలం కూడిందని వ్యాఖ్యానించారు. మమత సర్కారు సరైన భద్రత కల్పించకపోవడం వల్లే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. అల్లరి మూకలు రాళ్లు విసురుతున్నా పోలీసులు పట్టించుకోలేదని విజయవర్గీయ మండిపడ్డారు. ఇదిలావుంటే నడ్డాకు భద్రతా కల్పించలేకపోవడంపై వివరణ ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇదిలావుంటే దాడి అనంతరం డైమండ్ హార్బర్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన జేపీ నడ్డా.. బెంగాల్లో గూండా రాజ్యం ఇంకా ఎంతో కాలం కొనసాగదన్నారు. తృణమూల్ కార్యకర్తలు చేసిన రాళ్లదాడివల్ల తన కాన్వాయ్‌లో దెబ్బతినని కారు లేదని నడ్డా వెల్లడించారు.

# నీట్‌ను రద్దుచేసే యోచన లేదు

## కేంద్ర విద్యాశాఖ మంత్రి



న్యూఢిల్లీ,డిసెంబరు 10 : నీట్-2021 ప్రవేశపరీక్షను రద్దుచేసే ఆలోచనేది తమకు లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ నిషాంక్ స్పష్టంచేశారు. అయితే JEE మెయిన్ పరీక్షలను ప్రతి ఏడాది రెండు కంటే ఎక్కువసార్లు నిర్వహించే విషయమై ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం కోసం లైవ్ సెషన్ నిర్వహించిన మంత్రి.. CBSE బోర్డు ఎగ్జామ్స్ 2021, JEE మెయిన్ 2021, NEET 2021కి సంబంధించి వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. విద్యార్థుల నుంచి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. CBSE బోర్డు 2021 వార్షిక పరీక్షల తేదీలు, ప్రాక్టికల్స్ నిర్వహణ, సిలబస్ కుదింపు తదితర అంశాలపై విద్యార్థులు సందేహాలు లేవనెత్తారు. అయితే CBSE సిలబస్‌ను ఇప్పటికే 30 శాతం తగ్గించినట్లు మంత్రి తెలిపారు. తొలగించిన చాప్టర్ల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ, వార్షిక పరీక్షల తేదీలకు సంబంధించి భవిష్యత్ పరిస్థితులను నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# రైతుల నిరసనల వెనుక చైనా, పాక్ కుట్ర



న్యూఢిల్లీ,డిసెంబరు 10 : కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖ మంత్రి రావుసాహెబ్ దాన్వే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కొత్త వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపడుతున్న రైతుల వెనుక చైనా, పాక్ కుట్ర ఉన్నట్లు ఆయన ఆరోపించారు. గతంలోనూ పౌరసత్వ సవరణ చట్టం, నేషనల్ రిజిస్టార్ ఆఫ్ సిటిజన్స్ తీసుకువచ్చిన సమయంలో ముస్లింలను తప్పుదోవ పట్టించినట్లు ఆయన వెల్లడించారు. అయితే సీఏఏ, ఎన్ఆర్సీ అంశంలో వాళు విఫలం అయ్యారని, అలాగే కొత్త చట్టాల వల్ల నష్టం జరుగుతుందని రైతుల్ని తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆయన విమర్శించారు. మహారాష్ట్రలోని జాల్నా జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుతం కొనసాగుతున్న నిరసనలు రైతులవి కావు అని, ఆ ఆందోళనల వెనుక చైనా, పాక్ హస్తం ఉందని, తొలుత ముస్లింలను రెచ్చగొట్టారని, ఎన్ఆర్సీ వస్తోంది, సీఏఏ వస్తోందని, ముస్లింలు ఈ దేశం విడిచి వెళ్లాలని ఎవరు వారిని బెదిరించారని ఆయన అడిగారు. ఈ దేశాన్ని ఒక్క ముస్లిం వ్యక్తి అయినా విడిచి వెళ్లారా అని ప్రశ్నించారు. సీఏఏ, ఎన్ఆర్సీ విషయంలో వాళ్ల ప్రయత్నాలు ఫలించలేదని, ఇప్పుడు రైతుల్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇది ఇతర దేశాల కుట్ర అని మంత్రి దాన్వే విమర్శించారు. గోధుమలను కిలో రూ.24కు, వరి బియ్యాన్ని కిలో రూ.34కు కొంటున్నామని, కానీ వాటిని ప్రజా పంపిణీ ద్వారా కేవలం కిలో రూ.2, కిలో రూ.3కే ఇస్తున్నామని, వీటిపై సబ్సిడీ కోసం ప్రభుత్వం 1.75 కోట్లు ఖర్చు చేస్తున్నదని మంత్రి తెలిపారు.



## జీహెచ్ఎంసీ నూతన పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి: లక్ష్మణ్

హైదరాబాద్,డిసెంబరు 10 : జీహెచ్ఎంసీ నూతన పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ అన్నారు. కొత్తగా గెలిచిన ప్రజాప్రతినిధులను ప్రభుత్వం విశ్వాసంలోకి తీసుకోవాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలపై బీజేపీ పోరాటం చేస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. టీఆర్ఎస్‌లో అంతర్మథనం ప్రారంభమైందని చెప్పారు.

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు మధిర వాసులు మృతి

**మధిర, డిసెంబర్ 10, ప్రజాపాలన :** కృష్ణా జిల్లా జగ్గయ్యపేట గరికపాడు ఫ్లైఓవర్‌పై ఘోరప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, ఆరుగురికి గాయాలయ్యాయి. ప్రమాదంలో మాచర్ల శ్యామ్(60), మాచర్ల శారద(55), మాచర్ల శ్యామల(38) మృతి చెందారు. భాగ్యలక్ష్మి, నవీన్, మాన్యశ్రీ(7), గోపి(8), అక్షయ్, డ్రైవర్ సైదులు గాయపడ్డారు. మృతులు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మధిరలోని ఆత్కూరు వాసులుగా గుర్తించారు. ప్రమాదం జరిగిన సమయంలో.. కారులో డ్రైవర్ సహా ఎనిమిది మంది ప్రయాణికులు ఉన్నారు. వేములవాడకు వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. మృతులు, క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు.

# అయ్యప్ప దేవాలయంలో ఉదయాస్తమాన పూజలు

**మధిర, డిసెంబర్ 10, ప్రజాపాలన :** అయ్యప్ప దేవాలయంలో ఉదయాస్తమాన పూజలలో శ్రీ పాడి రమేష్ రెడ్డి వెంకటలక్ష్మి గార్ల దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఈ పూజా కార్యక్రమాన్ని కేరళ సాంప్రదాయ ప్రకారం తాంత్రిక పూజ తో శ్రీ శబరి దినేష్ గారిచే ఉదయం ఐదున్నర గంటలకు గణపతి హెూమం తో మొదలైనది ఏడు గంటలకు సి వేలి పూజా కార్యక్రమం 9 గంటలకు 18 రకాల అభిషేకాలు సాయంత్రం ఎనిమిది గంటలకు సివిల్ పూజా కార్యక్రమం 8 45 నిమిషా లకు శ్రీ స్వామివారి హరిహరాసనం తో ఈ ఉదయాస్తమాన పూజ ముగియనున్నది ఈ కార్యక్రమంలో శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ట్రస్ట్ సభ్యులు అయ్యప్ప భక్తులు మాలధారులు గురు స్వాములు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని పదవి నుంచి సస్పెండ్ చేయాలి : ప్రొఫెసర్ నునావత్ దేవదాస్ నాయక్



**జగిత్యాల, డిసెంబర్ 9 (ప్రజాపాలన):** గిరిజన విలేకరి సంతోష్ నాయక్ ను బెదిరించడంతో పాటు, అసభ్యకర పదజాలంతో దూషించిన పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై కేసు నమోదైనంత మాత్రనా తాము శాంతించేది లేదని, వారిని పార్టీ మరియు పదవి నుంచి సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియన్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రొ.నునావత్ దేవదాస్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నునావత్ దేవదాస్ నాయక్ గిరిజన విలేకరి సంతోష్ నాయక్‌ను బెదిరించడంతో పాటు, అసభ్యకర పదజాలంతో దూషించిన పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ మరియు పదవి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులను దూషించడం, బెదిరింపులకు గురిచేయడం సరికాదని అన్నారు. గిరిజనుల ఐక్య పోరాటాలతోనే వీటిని తిప్పిగొడతామని, గిరిజనుల పట్ల గానీ ఏ రాజకీయ పార్టీ నాయకుడైనా ఇలాంటి చేష్టలకు పాల్పడితే సరైన రీతిలో బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే వైఖరి పట్ల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుతామని వారు స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా టిఆర్ఎస్ పార్టీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని కలిసిన వేములవాడ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు



**కథలపూర్, డిసెంబర్ 9 (ప్రజాపాలన) :** వేములవాడ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడి గా ఎన్నికైన సందర్భంగా యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ శ్రీకృష్ణ గారిని కలిసిన వంశీ కాశవత్రి. అనంతరం ఏ ఐ సి సి చీఫ్ శ్రీమతి సోనియాగాంధీ గారి జన్మదిన సందర్భంగా ఢిల్లీలో నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ గారి అధ్యక్షతన కుట్టుమీషీన్ లు పంచండం జరిగింది ఈ కార్యక్రమంలో ఐ వై సి జాయింట్ సెక్రటరీ శ్రీ కృష్ణ అల్లవారు,తెలంగాణ జనరల్ సెక్రటరీ సామ్రాట్ వంశీ, వేములవాడ నియోజకవర్గము కాశవత్రి వంశీ కరీంనగర్ కమిటీ పాల్గొన్నారు.

# సన్న రకం వడ్లకు 2500 మద్దతు ధర ప్రకటించాలి



వెల్గటూర్, డిసెంబర్ 10 (ప్రజాపాలన) : గురువారం రోజు వెల్గటూర్ మండల కేంద్రంలో సన్న రకం వడ్లకు 2500 మద్దతు ధర ప్రకటించాలని, లక్ష రూపాయిల రుణ మాఫీ వెంటనే అమలు చేయాలనీ,మండలం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి అనంతరం వెల్గటూర్ తహసీల్దార్ ఎం.రాజెందర్ కు వినతిపత్రం అసంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, కిసాన్ మోర్చా అధ్యక్షులు రావు హనుమంత రావు ఆధ్వర్యంలో అందజేశారు.

బి.జె.పి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువూన్ వైకుంఠం, జిల్లా కార్యవర్గ సభ్యులు గుంత సంతోష్ కుమార్, మండల బి.జె.పి కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ గడ్డం మల్లారెడ్డి, మాజీ మండల బి.జె.పి అధ్యక్షులు సంకోజు తిరుమలా చారి, రాజారామ్ పల్లి ఎం.పి.టి.సి గాజుల మల్లేశం, నాయకులు క్యాతం సుధాకర్,చేపురి మల్లయ్య, గుమ్ముల సతీష్, బుద్దే బాపు,భూసరపు తిరుపతి, గాజుల నరేష్, కరిడే రాజన్న, రంగు పుణ్ణం, బండారి గంగాధర్, చల్లురి రాకేష్, కల్లేడ మహేష్, కల్లెడ నరేష్, కురుమచెలం శ్రీధర్, గుజ్జుల గంగయ్య, ఇంజపురి అంజయ్య, తిరుణహరి వెంకటస్వామి, కాశ నరేష్, కోతపెల్లి రాజశేఖర్, దుంపటి శ్రావణ్, సమ్మెట బాపు రాజ్, కాశ సురేష్, గోపతి జనార్దన్, దుర్గం రమేష్, బెడల మని, దుర్గం రంజిత్, దుర్గం రాజకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి



**మధిర, డిసెంబర్ 10, ప్రజాపాలన :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ యుఎస్‌పీసి ఆధ్వర్యంలో దశల వారీగా జరుగుతున్న పోరాటంలో భాగంగా ఈరోజు పాఠశాల స్థాయిల్లో నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలియజేసే కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దెందుకూరు నందు ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల తో చర్చలు జరిపి 3 సంవత్సరాలు అవుతున్నా ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు. గత 6 సంవత్సరాలుగా ఎంతోమంది ఉపాధ్యాయులు పదోన్నతి పొందకుండానే రిటైర్డ్ అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని, పండిట్, పిఈటీ అప్ గ్రెడేషన్ అమలు చేయాలని, 64% ఫిట్మెంటుతో పీఆర్‌సీ వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సు 61 సంవత్సరాలకు పెంచాలని.. మిగతా అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నారాయణదాసు, లోవెల్ కుమార్, పురుషోత్తమ రావు,రామకృష్ణ, శరత్, రేణుక,జానకి దేవి, హసీనా బేగం, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజోపయోగార్థం ప్రభుత్వ స్థలాలు పరిశీలన

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 ( ప్రజాపాలన ) :** ప్రజావసరాలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాలను పరిశీలించానని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. గురువారం వికారాబాద్ మున్సిపల్, మండల పరిధిలో గల ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ నియోజకవర్గంలోని రాజీవ్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో, బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలలో, అనంతగిరిపల్లి, పులుసుమామిడి బురాన్ పల్లీ గ్రామాలలో గల పలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించామని అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో టిటిడి కల్యాణ మండపం, ఆర్టిఏ కార్యాలయం, ఈఎస్ఐ ఆసుపత్రి తదితర నిర్మాణాలకు అన్ని విధాలా అనుకూలంగా ఉండే ప్రదేశాల కోసం రెవిన్యూ అధికారులతో కలిసి పలు ప్రభుత్వ స్థలాలను పరిశించారు. వికారాబాద్ ఆర్డిఒ ఉపేందర్ రెడ్డి, తహశీల్దార్ రవీందర్, డిప్యూటి తహశీల్దార్ యాదయ్య, వికారాబాద్ సర్వేయర్ మహేందర్ తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ కానుకల పంపిణీ



**మధిర, డిసెంబర్ 9 (ప్రజాపాలన) :** స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసే క్రిస్మస్ కానుకల పంపిణీకి సంబంధించి కార్యక్రమంపై మధిర నియోజకవర్గ పాస్టర్ల సంఘం అధ్యక్షులతో ఎమ్మార్వో మరియు జాయింట్ సబ్ రిజిస్టర్ డి సైదులు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగుకు నియోజకవర్గ పరిధిలోని పాస్టర్ల సంఘ అధ్యక్షులు హాజరయ్యారు.

# బొల్లెద్దు కృష్ణకు నివాళి



**మధిర, డిసెంబర్ 9 (ప్రజాపాలన) :** మధిర పట్టణంలో, 20, వాడివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బొల్లెద్దు, రాజేంద్ర తండ్రి బొల్లెద్దు కృష్ణ, దినకర్మకు హాజరై నివాళులర్పిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సూరం శెట్టి కిషోర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, సూర్యదేవర కోటేశ్వర రావు, సైదులు పురం సర్పంచ్, పులి బండ్ల చిట్టి బాబు, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ, పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు, ఎస్ కే బాజీ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు, నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొంగల ప్రసాద్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చింత మాల శ్రీనివాసరావు, రహీం గొల్లమందల శ్రీనివాస్, జింకల కోటేశ్వరరావు,ఎండి రహీం, మైలవరపు చక్రి నివాళులు అర్పించారు,

# కరోన కట్టడిపై వైద్యాధికారులతో సమీక్షసమావేశం





**జగిత్యాల, డిసెంబర్ 10 (ప్రజాపాలన) :** జగిత్యాల జిల్లాలో గ్రామాలు మరియు జగిత్యాల పట్టణంలో రెండవదశ కారోన కట్టడి చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జెడ్పిచైర్పర్సన్ దావ వసంత సురేష్ జిల్లా ప్రజా పరిషత్ మరియు హెచ్.డి.ఎస్, జిల్లా వైద్యాధికారి, మెడికల్ సూపర్డెంట్ మరియు ఆర్.ఎం.ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# పత్రిక విలేఖరని దూషించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

### ఆర్‌డివోకి వినతిపత్రం ఇచ్చిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖుతుబద్దీన్ పాషా



**మెట్ పల్లి, డిసెంబర్ 9 (ప్రజాపాలన) :** మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఖుతుబద్దీన్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆర్ డి వో కి వినతిపత్రం అందజేశారు. విషయం ఏమనగా పఠాన్ చెరువు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వార్త విలేఖరిపై అసభ్యకర పదజాలం దూషించడం సబబు కాదు, ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి, అక్రమంగా అన్యాయంగా ప్రభుత్వ భూములను, ప్రైవేట్ వ్యక్తులను బెదిరిస్తూ భూకబ్జాలకు పాలుపడుతున్న ఎమ్మెల్యే నూ అరెస్ట్ చేయాలని కోరుచున్నాము. ప్రజాస్వామ్యంలో పత్రిక ముఖ్య పాత్ర పోషిస్తునటవంటి విషయంలో ఒక విలేఖర్ని అవమానించిన ఎమ్మెల్యేను తప్పకుండా అరెస్టు చేసి విలేఖరికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెజ్జరాపు శ్రీనివాస్, కన్వీనర్ టిపిసిసి మైనారిటీ డిపార్ట్మెంట్, అబ్దులుహఫీజ్, జెట్టి లింగం, బైరి జగన్ పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ పొంగులేటి



**మధిర, డిసెంబర్ 9 (ప్రజాపాలన) :** మధిర లో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి మొండితోక సుధాకర్ రావు, యన్నం కోటేశ్వరరావు, చెరుకూరి నాగర్జున,సితారమి రెడ్డి,చావలి రామరాజు యాదవ్,మునిసిపల్ వైస్ చైర్పర్సన్ శీలం విద్యాలత, టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయపట్నంలో అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



**మధిర, డిసెంబర్ 9 (ప్రజాపాలన) :** మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో ఇనపనూరి మరియదాసు (35) అనే వ్యక్తి నందిగామ బైపాస్ వైరా నది ఒడ్డున దర్గా దగ్గర అనుమానాస్పదస్థితిలో మృతి చెంది పడి ఉన్నాడు. స్థానికుల కథనం ప్రకారం మంగళవారం రాత్రి భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాల నేపథ్యంలో వివాదం జరిగినట్లు సమాచారం. ఆ రోజు ఇంట్లో నుండి బయటకు వెళ్లిన మరియదాసు గురువారం తెల్లవారుజామున అటుగా పొలాలకు వెళ్తున్న వారికి శవమై కనిపించడంతో వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారిస్తున్నారు.

# గుర్రం వీరయ్య చౌదరిని పరామర్శించిన పొంగులేటి



**మధిర, డిసెంబర్ 9 (ప్రజాపాలన) :** దెందుకూరు గ్రామానికి చెందిన గుర్రం వీరయ్య చౌదరికి ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో కాలు విరిగినది. అది తెలుసుకున్న పొంగులేటి గారు ఈ రోజు దెందుకూరు గ్రామంలోని వారి స్వగృహంలో పరమర్శించి నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు కొల్లూరి శ్రీను. మాదాలశరత్. గుర్రం శివ,బిట్టు రామారావు, పగడిపల్లి రాములు, ఉద్దండు, కొల్లూరిబాబు, బ్రమ్మం, నాగబాబు, తిరుమలరావు, బుగ్గవీటి కిరణ్,మంగముడి వెంకయ్య, స్వామిదాసు కొనకాలు. కొల్లి సాయి,గుర్రం భాస్కర్,గుర్రం అచ్యుత్ రావు, గోపాలకృష్ణ, చుంచు ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |

## మావోయిస్టు కొరియర్ మరియు మాజీ దళ సభ్యుడు అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా పాలన :మావోయిస్టు కొరియర్, మాజీ దళ సభ్యుడు పోడియం జయ రామ్ గురూజీ ఇడమయ్య, నివాసం: కొండివాయి గ్రామం చర్ల మండలం. 2006వ సంవత్సరం నుండి నేటి వరకు నిషేధిత మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యునిగా, ఏరియా కమిటీ మెంబర్గా (ఏసీమ్ ), కొరియర్గా వివిధ హోదాల్లో పనిచేశాడు.ప్రస్తుతం తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రెటరీ హరి భూషణ్ లక్మా, బి కె –ఇ జి డివిజన్ కార్యదర్శి ఆజాద్ లకు కొరియర్గా పని చేస్తున్నాడు.మొత్తం యాభై కేసుల్లో నిందితుడిచత్తీస్ఘడ్ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో మరికొన్ని నేరాల్లో నిందితుడు.ఇతని వద్ద నుండి పోలీసులు జెలటిన్ స్టిక్స్, డిటోనేటర్ లు వంటి ప్రేలుడు పదార్థాలు స్వాధీనం.

భద్రాచలంASP డాక్టర్ వినీత్ ఐపీఎస్ వెల్లడి.

9-12-2020 మధ్యాహ్నం 3 గంటలకు నిషేధిత సిపిఐ మావోయిస్ట పార్టీ 20వ %భూా+ూా% ఆవిర్భావ వారోత్సవాలలో భాగంగా మావోయిస్టు పార్టీ తెలంగాణ ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో మీటింగ్ నిర్వహించి, భారీగా పేలుడు పదార్థాలతో విధ్వంసం సృష్టించాలని కుట్రపన్నినారన్న విశ్వసనీయ సమాచారం మేరకు స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక చర్ల పోలీసులు చింతగుప్ప బోధనెల్లి అడవి ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించారు. అది గమనించిన పోలీసులు వారిని వెంబడించి, అందులో ఒకరిని పట్టుకుని విచారించగా అతని వివరాలు పోడియం జయరాం గురూజీ ఇడమయ్య, తండ్రి భీమయ్య, వయసు 30 సంవత్సరాలు, నివాసం కొండివాయి గ్రామం చర్ల మండలం అని పేర్కొనడం జరిగింది. అతనివద్ద లభించిన స్టీల్ టిఫిన్ బాక్స్ లో 10- జెలటిన్ స్టిక్స్, 2 -డిటోనేటర్ లు, 2 - ఎలక్ట్రికల్ వైర్ బండిల్స్, 2 - ఎలక్ట్రిక్ బ్యాటరీలు గమనించి పూర్తిస్థాయిలో విచారించగా అతను 2006వ సంవత్సరం నుండి నేటి వరకు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో పని చేసినట్లుగా తెలిపాడు. 2006లో మొదటగా అప్పటి మిలీషియా కమాండర్ అయిన రతన్ కి కొరియర్గా మూడు సంవత్సరాలు పనిచేసి, అనంతరం 2009 నుంచి 2012 వరకు సుఖదేవ్ దళంలో మావోయిస్టు పార్టీ సభ్యునిగా, ఆ తర్వాత ప్రమోషన్ పొంది 2012 నుండి 2015 వరకు చర్ల వెంకటాపురం మావోయిస్టు పార్టీ ఏరియా సభ్యునిగా పనిచేశాడు. అనంతరం 2016 నుండి నేటి వరకు తెలంగాణ మావోయిస్టు పార్టీ స్టేట్ కమిటీ సెక్రటరీ హరిభూషణ్ లక్మ కి మరియు బి కే –ఇ జి సెక్రటరీ అయిన ఆజాద్ కి ప్రధాన కొరియర్ గా పని చేస్తున్నాడు. 2006వ సంవత్సరం నుండి నేటి వరకు సుమారు 15 సంవత్సరాలుగా నిషేధిత మావోయిస్ట పార్టీలో వివిధ హోదాల్లో కొనసాగుతూ తెలంగాణ రాష్ట్రంలో యాభైకి పైగా నేరాల్లో పాల్గొన్నాడు. వీటితో పాటు ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో మరికొన్ని నేరాల్లో పాల్గొన్నాడు. వీటిలో అనేక కేసులు %ఖూూా%నమోదై ఉన్నాయి.

ప్రస్తుతం నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ %భూా+ూా% ఆవిర్భావం జరిగి 20 సంవత్సరాలు అయినందున డిసెంబర్ 2 నుండి వారోత్సవాలు జరపాలని నిర్ణయించి, అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో విధ్వంసక చర్యలు జరిపి తమ ఉనికిని చాటుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ స్టేట్ కమిటీ అగ్రనాయకత్వం మరియు ఏరియా కమిటీలు, మిలీషియా కమిటీలు కుట్రపన్ని, కుట్రలో భాగంగా నిందితుడు జయరాం మరికొంత మంది మిలేషియా సభ్యులతో కలిసి, కూంబింగ్ లో ఉన్న పోలీస్ పార్టీ లను టార్గెట్ చేసి, ప్రేలుడు పదార్థాలతో బ్లాస్టింగ్ చేసి, పోలీసులను హతమార్చాలనే లక్ష్యంతో ఒక టిఫిన్ బాక్స్ లో ప్రేలుడు పదార్థాలతో వస్తుండగా కూంబింగ్ లో వున్న చర్ల పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. మిగిలిన మిలీషియా సభ్యులు పారిపోయారు.

పోలీసులు అరెస్టు చేసిన నిందితుని దగ్గరనుండి 10- జెలటిన్ స్టిక్స్, 2 -డిటోనేటర్ లు, 2 -ఎలక్ట్రికల్ వైర్ బండిల్స్, 2 -ఎలక్ట్రిక్ బ్యాటరీలు ఒక స్టీల్ టిఫిన్ బాక్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందుతునిపై హత్యా ప్రయత్నం మరియు ప్రేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు కు పంపబడుతున్నాడు.

మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోవాలి: డాక్టర్ వినీత్,

గ్రామీణ ప్రాంత యువతీ యువకులు అభివృద్ధిని కోరుకుంటు న్నారని, నిషేధిత మావోయిస్టు పార్టీకి పని చేయడానికి ఆసక్తిగా లేరని, కానీ ప్రజల అభిప్రాయాలకి విరుద్ధంగా నిషేధిత మావోయిస్టు పార్టీ వ్యవహరిస్తూ స్థానిక ప్రజల చేత బలవంతంగా నిషేధిత మావోయి స్ట పార్టీలో పని చేయించుకుం టున్నారు అని %ూూా% తెలిపారు. ఎవరైనా మావోయిస్టు పార్టీ మిలిషియా సభ్యులు గానీ, మావోయిస్టు పార్టీ కమిటీ సభ్యులు గానీ, దళ సభ్యులు గానీ స్వచ్ఛందంగా లొంగిపోతే వారి పైన ఉన్నటువంటి కేసులన్నీ మాఫీ చేస్తామని, జనజీవన స్రవంతిలో కలిసి బ్రతకడానికి వారికి కావలసిన ఆర్థిక సహాయం, జీవనోపాధిని కల్పిస్తామని, పోలీసులు వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటారని వినీత్ తెలిపారు.

## రైతుల మేలు కోసమే నూతన వ్యవసాయ చట్టం

### బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు జె బి పౌండేల్

### శిక్షణా తరగతులలో దశ, దిశా, నిర్దేశం

### బిజెపి పార్టీలో పలువురి చేరిక

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): రైతులకు అన్ని రకాల అభివృద్ధి, వారి ఉన్నతిని ఆలోచించి నూతన వ్యవసాయ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు జె బీ పౌడెల్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో నాయకులు కార్యకర్తలు చేయవలసిన కార్యక్రమాల గురించి పార్టీ బలోపేతం గురించి తీసుకోవాల్సిన నిర్ణయాలపై నాయకులకు కార్యకర్తలకు వివరించారు. ఈ నెలలో అన్ని మండల కేంద్రాలలో పార్టీ సంస్థాగత శిక్షణ తరగతుల నిర్వహణ గురించి ఆయా మండలాల అధ్యక్షులకు దశ దిశ నిర్ధారించామన్నారు. అదేవిధంగా




ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామానికి చెందిన హర్షవర్ధన్ చారి తన అనుచరులతో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి లు ఆత్మ రామ్ నాయక్, కొత్త పెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ సుదర్శన్ గౌడ్, కొంగ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు విశాల్ ఖా%శీ%ద్రే, సత్యనారాయణ, రాజేశ్వరి, సప్త శ్రీనివాన్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటకు కేసీఆర్ వరాల జల్లు

(మొదటి పేజీ తరువాయి)

సిరసనగండ్ల, మరపడక, దుబ్బాక నియోజకవర్గంలో పది గ్రామాలు. పెద్దగుండవెల్లి, తిమ్మాపూర్, తోగుట మండలంలో బండారుపల్లి, ఎల్లారెడ్డిపేట, పెద్దమాసానిపల్లి, ఘన్పూర్, గుడికందుల, మిర్దొడ్డి మండల కేంద్రంతో సహా, మిర్దొడ్డి, ధర్మారం, కొండాపూర్ గ్రామాలకు నీళ్లు అందిస్తామన్నారు. ఇందుకు సంబంధించి వెంటనే జీవో జారీ చేస్తామన్నారు.

రూ.165 కోట్లతో సిద్దిపేట నియోజకవర్గ రింగ్ రోడ్డు..

రూ. 165 కోట్ల వ్యయంతో సిద్దిపేట నియోజకవర్గ రింగ్ రోడ్డు(డబుల్ లైన్) ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. ఇప్పటికే ప్రతిపాదనలు తయారు అయినట్లు తెలిపారు. రాజీవ్ రహదారి-రాజీవ్ రహదారి( పొన్నాల కాడ మొదలై దుద్దెడకు వచ్చి కలిసేవిధంగా) 75 కిలోమీటర్ల మేర రింగ్ రోడ్డు నిర్మాణం. పొన్నాల, కిష్టసాగర్, ఎన్సానపల్లి, వెంకటాపూర్, బుస్సాపూర్, ఇర్కోడ్, రాంపూర్, రావురూకల, పుల్లూరు, మల్యాల, గంగాపూర్, మచాపూర్, చిన్నకోడూరు, రామునిపట్ల, గోనేపల్లి, ఒబులాపూర్, పాలమాకుల, వెంకటాపూర్, తిమ్మాయపల్లి, బందారం, దుద్దెడ రాజీవ్ రహదారి, దాదాపు 22 గ్రామాలు చుట్టుకుంటూ రింగ్రోడ్డు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. దీన్ని కూడా తక్షణమే మంజూరు చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు. వీటితో పాటు

సిద్దిపేట నుంచి ఇల్లెంతకుంట 25 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారి నిర్మాణం

సిద్దిపేట పట్టణానికి మరో వెయ్యి డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు

త్రి టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు

బస్తీ దవాఖానా ఏర్పాటు

సిద్దిపేట కోమటిచెరువు అభివృద్ధికి మరో రూ. 25 కోట్లు మంజూరు

రూ. 50 కోట్ల వ్యయంతో ఆడిటోరియం నిర్మాణం

రూ. 25 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ల ఏర్పాటు. ఇందుకు సంబంధించిన నిధులను, పరిపాలన అనుమతులను తక్షణమే మంజూరు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు.

# సెంట్రల్ విస్టాకు మోదీ శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

అయితే సెంట్రల్ విస్టా భవనాన్ని భారతీయ సంస్కృతి ప్రతిబింబిచేలా నిర్మించనున్నారు.

**సెంట్రల్ విస్టా ఇలా..**

ఉభయ సభల పబ్లిక్ గ్యాలరీల్లో 530 సీట్లు ఉండనున్నాయి

1244 ఎంపీలకు అనువైన రీతిలో సీట్లను కేటాయించనున్నారు

రాజ్యసభలో 348 ఎంపీలకు సీటింగ్

లోక్సభలో 888 ఎంపీలకు సీటింగ్

64,500 మీటర్ల విస్తీర్ణంలో కొత్త పార్లమెంట్ భవనం

**నూతన పార్లమెంట్ దేశ ప్రజలకు గర్వకారణం**

నూతన పార్లమెంట్ భవనం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, భారతీయుల ఆకాంక్షలకు ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రస్తుత భవనం భారత ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసిందని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం దేశ రాజధాని ఢిల్లీలోని సంసద్ మార్గ్లో నూతనంగా అన్ని వసతులతో నిర్మించనున్న పార్లమెంట్ భవనానికి ప్రధాని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేశ్ జోషి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణసింగ్ తదితరులు హాజరయ్యారు. భూమి పూజ అనంతరం ప్రధాని మోదీ దేశ ప్రజల్ని ఉద్దేశిస్తూ మీడియాతో మాట్లాడారు.. "అంబేద్కర్ వంటి మహనీయులు సెంట్రల్ హాల్లో రాజ్యాంగ రచన చేశారు. చరిత్రను గౌరవిస్తూనే వాస్తవ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. నూతన భవనంలో అనేక సౌకర్యాలు రానున్నాయి. కొత్త భవనం ఎన్నో విశిష్టతలతో రూపుదిద్దుకోబోతోంది. ప్రస్తుత భవనం స్వాతంత్ర్యం తర్వాత దేశానికి దశదిశ నిర్దేశించింది. నూతన భవనం ఆత్మనిర్భర్ భారత్కు దిశానిర్దేశం చేయనుంద"ని అన్నారు. కాగా, నూతన



పార్లమెంట్ భవనాన్ని 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. ఇందుకోసం దాదాపు రూ.971 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. 888 మంది లోక్సభ సభ్యులు, 384 మంది రాజ్యసభ సభ్యులకు చోటు ఉండేలా దీని నిర్మాణం జరగనుంది. 2022 ఆగస్టు 15 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## ఆయన... నాకంటే గొప్ప నటుడు: విజయశాంతి

హైదరాబాద్: తెలంగాణ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల రక్తం కూడు తింటున్నారని బీజేపీ నాయకురాలు విజయశాంతి వ్యాఖ్యానించారు. గురువారం హైదరాబాదులోని బీజేపీ పార్టీ ఆఫీసులో ఆమె మాట్లాడుతూ.. అమరవీరుల శవాలపై కూర్చుని కేసీఆర్ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పతనం మొదలైందని, టీఆర్ఎస్ కనుమరుగవటం ఖాయమని అన్నారు. టీఆర్ఎస్తో కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేస్తోందని ఆరోపించారు. టీఆర్ఎన్ నాయకుల మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రధాని మోదీ ప్రజా సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారంటూ భవిష్యత్ బీజేపీదేనని ఆశాభావం వ్యక్తం చేశారు.రాఖీ కట్టిన చెల్లెళ్లకు లక్ష ఇవ్వలేని కేసీఆర్కు లక్ష కోట్లు ఎలా వచ్చాయని రాములమ్మ ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేసీఆర్... తన కంటే గొప్ప నటుడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ స్వార్థంతో తల్లి తెలంగాణ పార్టీని టీఆర్ఎన్లో విలీనం చేసుకున్నారని దుయ్యబట్టారు. తనను రాజకీయాల నుంచి తప్పించేందుకు కేసీఆర్ ఎన్నో ప్రయత్నాలు చేశారని, అవి విఫలం అయ్యాయని ఆమె అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు కారణంగానే అప్పట్లో బీజేపీని వీడానని చెప్పడం గమనార్హం. కేసీఆర్ నిరంకుశ విధానాలను ప్రజలు తిప్పి కొడుతున్నారన్నారు. దుబ్బాక, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కారు పార్టీకి ఓటర్లు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. తెలంగాణలో అధికారం చేపడతామని ధీమాగా చెప్పారు.




ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 11, డిసెంబరు 2020

# ప్రయివేటు వ్యవసాయ మార్కెట్లతో నష్టమే.!

నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దేశంలో పెల్లుబికిన ఉద్యమం కేంద్రంలో అధికారంలో వున్న వారికి ఆశ్చర్యం కలిగించింది. ప్రభుత్వం చెబుతున్న ప్రకారం ఈ చట్టాల వల్ల పెద్ద సంఖ్యలో ప్రయివేటు మార్కెట్లు ఏర్పాటవుతాయి, మధ్య దళారీలు మాయమవుతారు, రైతులు స్వేచ్ఛగా తమ సరుకును ఎవ్వరికైనా అమ్ముకోవచ్చు, కళ్లం దగ్గర ధర కూడా పెరుగుతుంది. రైతులు మాత్రం ఈ వాదనను అంగీకరించడానికి సిద్ధంగా లేరు. కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ మార్కెట్ లోకి ప్రవేశించడంతో పాటు కనీస మద్దతు ధర అనే పద్ధతిని లేకుండా చేయడానికే ప్రభుత్వం ఈ వాదనలు చేస్తున్నదని భావిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో ప్రధానమైన వాదనలను, వాటికి సంబంధించిన సమాధానాలను ఒకసారి పరిశీలిద్దాం.

ఎక్కువ మండీలు అవసరం

రైతు ఉత్పత్తుల వాణిజ్యం, వ్యాపారం (ప్రోత్సాహం- సౌలభ్యం)ల చట్టం-2020 ప్రకారం గ్రామీణ ప్రాంతంలో మార్కెట్ కమిటీలు పెత్తనం చెలాయిస్తున్నాయని ప్రచారం చేస్తున్నారు. ఈ అంచనా తప్పు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే వరి 29 శాతం, గోధుమ 44 శాతం మాత్రమే మండీలలో అమ్మబడుతున్నాయి. అంటే 49 శాతం వరి, 36 శాతం గోధుమలను స్థానిక ధాన్యం వ్యాపారులకు, ఎరువులు-మందుల సరఫరాదారులకు అమ్ముతున్నారు. మరో రకంగా చూస్తే రైతులు పండించిన పంటలో ఎక్కువ భాగం మండీలలో అమ్మడం లేదు. రెండు కారణాల వల్ల రైతులు మండీలకు బయటే అమ్ముకుంటున్నారు. మొదటి కారణం కావాల్సినన్ని మండీలు లేకపోవడం. 1976లో దేశం మొత్తం మీద 4,145 పెద్ద మార్కెట్లు ఉండేవి. సగటున 775 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో పని చేస్తుండేవి. జాతీయ వ్యవసాయ కమిషన్ సూచన ప్రకారం ఒక రైతు తన ఎండ్లబండిలో ఒక గంటలో మండీకి చేరుకునేలా ఉండాలి. ఈ సూచన అమలు జరగాలంటే ఒక మండీ 80 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండాలి. దీనిప్రకారం చూస్తే దేశంలో 41,000 మండీలు ఉండాలి. కానీ 2019లో 6630 మండీలు మాత్రమే ఉన్నాయి. దీని ప్రకారం చూస్తే 463 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక మండీ ఉన్నది. ఒక ప్రభుత్వ కమిటీ వేసిన లెక్కల ప్రకారం 2017లో 10,130 మండీలు ఉండాలని సూచించింది. ఏ లెక్క ప్రకారం చూసినా మండీల సంఖ్య తప్పనిసరిగా పెరగాల్సిందే అనేది అర్థం అవుతున్నది. రెండవ కారణం చిన్న, మధ్య తరగతి రైతులు తాము అమ్ముకునే కొద్దిపాటి పంట కోసం రవాణా చార్జీలు భరించి మండీకి తీసుకువెళ్ళి అమ్మితే గిట్టుబాటు కాదు. కాబట్టి రైతు తన గ్రామంలోని స్థానిక వ్యాపారికే తక్కువ ధరకైనా అమ్ముకోవడానికి సిద్ధపడుతున్నాడు. మండీల స్థానంలో ప్రయివేటు మార్కెట్లు ఏర్పాటు చేసినా చిన్న, మధ్య తరగతి రైతులు తమ గ్రామంలోని వ్యాపారికే తమ సరుకు అమ్ముకుంటారు. ఈ పరిస్థితి మారాలంటే పొలం దగ్గరే మెరుగైన ఆర్థిక వెసులుబాటు ఏర్పడాలి. రెండవది మండీలకు బయట అమ్ముకునే అవకాశం ఇప్పటికే చాలా రాష్ట్రాలలో ఉన్నది. ఇప్పటికే 18 రాష్ట్రాలు ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లకు బయట ప్రయివేటు మార్కెట్లు ఏర్పాటు చేసుకునే అనుమతినిచ్చాయి. 19 రాష్ట్రాలలో రైతుల దగ్గర నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం ఇచ్చాయి. ప్రభుత్వం ఇన్ని అవకాశాలు కల్పించినా ఇప్పటికీ ప్రయివేటు రంగం నుంచి చెప్పుకోదగ్గ పెట్టుబడి వ్యవసాయ రంగానికి రాలేదు. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే అది కూడా కొన్ని పంటలకు మాత్రమే ప్రయివేటు మార్కెట్లు ఏర్పడ్డాయి. మార్కెట్ వ్యవస్థలో ప్రయివేటు పెట్టుబడి బాగా తక్కువ ఉండటానికి ప్రధాన కారణం...పంట దిగుబడుల సేకరణ, అన్నీ ఒకచోటికి చేర్చడం మోయలేని భారం కనుక. మండీ వ్యాపారం లోకి ప్రయివేటు వ్యాపారులు ప్రవేశించాలంటే....కొత్తగా సేకరణ కేంద్రాల ఏర్పాటుకు విపరీతమైన ఖర్చు అవుతుంది. దానితోపాటు సిబ్బంది జీతాలు, గ్రేడింగ్, నిల్వ చేయడం, రవాణ ఖర్చులు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. చిన్న, మధ్య తరహా రైతులు పెరిగిన కొద్దీ ఖర్చు కూడా పెరిగిపోతుంది. కార్పొరేట్ సంస్థలు నగరాల్లో ఏర్పాటు చేసిన చిల్లర గొలుసుకట్టు దుకాణాలలో అమ్మకం, నిల్వ చేయడానికి అదనపు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రెండవది సరుకు మురిగిపోయే అవకాశం కూడా ఉంటుంది. అందుకని మాల్స్ నడిపేవారు కూరగాయలు, పండ్లు, మండీల నుంచే కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. నేరుగా రైతుల నుంచి కొనేందుకు ఇష్టపడటం లేదు.

వ్యాపార నిర్వహణ ఖర్చులు

ప్రయివేటు మార్కెట్లు ఏర్పాటయినా మండీలలో చెల్లించే పన్నులకు సమానంగా లావాదేవీల ఖర్చులు ఉంటాయి. అందుకని ప్రయివేటు రంగంలో రైతులు అధిక ధరలు పొందుతారనేందుకు హామీ ఏమీ లేదు. ప్రస్తుతం నడుస్తున్న ప్రయివేటు మార్కెట్లలో కూడా రైతులు ఎక్కువ ధర పొందడం లేదు. మండీ పన్నుల కంటే బయట లావాదేవీలకు ఎక్కువ ఖర్చు అయితే అది కూడా రైతు నెత్తిన పడుతుంది. తద్వారా ధర తగ్గిపోతుంది. దాంతో రైతు నుంచి మరింత ధర పిండినట్టు అవుతుంది. మండీలలో వసూలు చేస్తున్న పన్నులు నిరుపయోగమని చాలా మంది వాదిస్తుంటారు. మండీలలో వసూలయిన పన్నులు మండీలలో మౌలిక సదుపాయాల కల్పనకే తిరిగి ఖర్చు పెడుతుంటారు. మండీల పన్నులు తగ్గిస్తే సౌకర్యాల కల్పనకు మిగులు ఏర్పడక నిధులు తగ్గిపోతాయి. దానితో ఏ అభివృద్ధీ జరగదు. పంజాబులో ప్రభుత్వం మార్కెట్ కమిటీ ఫీజు, గ్రామీణ అభివృద్ధి ఫీజు పేరుతో రెండు ఫీజులు వసూలు చేస్తున్నది. పంజాబ్ మండీ బోర్డులు ఈ నిధులను గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి, దావాఖానాలకు, తాగునీటి సరఫరాకు, మురుగు నీళ్ల నిర్వహణకు, గ్రామీణ విద్యుదీకరణకు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఉపశమనం కల్పించేందుకు వాడుతున్నారు. మండీల వ్యవస్థను నిర్వీర్యం చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి, నిర్వహణకు నిధుల కొరత ఏర్పడుతుంది.

కనీస మద్దతు ధర భవిష్యత్ ఏమిటి?

కనీస మద్దతు ధర అనేది కాగితాల మీద ఉంటుంది. ఇప్పుడు రూపొందిస్తున్న విధానాలను గమనిస్తే కనీస మద్దతు ధరను నిర్వీర్యం చేసే వ్యూహం కనబడుతున్నది. ఉత్పత్తి ఖర్చులు, కూలీల ఖర్చులు, వ్యవసాయంలో చాలా వేగంగా పెరుగుతున్నాయి. అందుకని కనీస మద్దతు ధరను ప్రతి సంవత్సరం పెంచితేనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీవన ప్రమాణాలను కాపాడుకోవచ్చు. గత అయిదారేళ్లుగా కనీస మద్దతు ధర చాలా నెమ్మదిగా పెరుగుతున్నది. రెండవ అంశం కనీస మద్దతు ధర నిర్ణయించేందుకు ఉత్పత్తి ఖర్చులో కుటుంబ శ్రమ విలువను కూడా కలిపి...ఆపై 50 శాతాన్ని జోడించి ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించలేదు. దీంతో రైతులు ప్రతి పంటలో క్వింటాల్‌కు రూ. 200 నుంచి రూ. 500 వరకు నష్టపోతున్నారు. వ్యవసాయ ధరలు, ఖర్చుల కమిషన్ ప్రభుత్వానికి బహిరంగంగా జరుగుతున్న ఆహారధాన్యాల కొనుగోళ్ళను అరికట్టాలని సూచించింది. రైతులకు నష్టదాయకమైన ఈ విధానాలు రైతులకు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో పంటల కొనుగోళ్ళు కనీస మద్దతు ధరకే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు, మండీలలో జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలోని రైతులు చట్టపరంగానే తమకు రెండు వైపులా నష్టం జరగవచ్చని భావిస్తున్నారు. మండీలు బలహీనపడి, ప్రయివేటు మార్కెట్లు ప్రవేశించి...కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వకుండా విస్తరించితే... కాలక్రమంలో వీరికి కనీస మద్దతు ధర రాదని భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ల అవసరం తీరిపోయిందని, రాష్ట్రాలు మండీలకు స్వస్తి చెప్పవచ్చని నవంబర్ 2019లో కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. ఈ అంశాన్ని రైతులు గమనిస్తూనే ఉన్నారు. నిరసన తెలుపుతున్న రైతులను దేశద్రోహులని, ఖలిస్థాన్ వాదులని ముద్ర వేయడం కూడా రైతులను ప్రభుత్వం నుంచి దూరం చేసింది. వ్యవసాయ బిల్లుల విషయంలో ప్రభుత్వం చేసిన శాసనపరమైన దుస్సాహసం సరైనది కాదు. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. ప్రభుత్వం పునరాలోచించుకుని బేషరతుగా రైతులను చర్చలకు ఆహ్వానించాలి. ఇదే సందర్భోచిత ప్రారంభం అవుతుంది.

# సైన్యం మనోనిబ్బరాన్ని దెబ్బ తీసే ప్రతిపాదనలు



ప్రధాని మోడీ తనకు ఏ చిక్కు సమస్య ఎదురైనా...దేశభక్తి గురించి, దేశ సరిహద్దుల్లో అన్నింటికీ తెగించి కావలి కాస్తున్న వీర జవాన్ల గురించి మాట్లాడతారు. నోట్ల రద్దును విమర్శిస్తే బొత్తిగా దానితో సంబంధం లేని వీర సైనికుల ప్రస్తావన మన్ కీ బాత్‌లో తీసుకు వచ్చారు. మనకు ఎంత దేశభక్తి ఉన్నా అది ఆ వీర సైనికుల తెగువ పాటిది కాలేదు కదా అని మనం మిన్నకుండిపోతాం. అయితే తాజాగా మోడీ ప్రభుత్వం ఆ రక్షణ రంగం లోని సిబ్బంది పెన్షన్లకే ఎసరు పెడుతూ ప్రతిపాదనలు ముందుకు తెచ్చింది. ఒక పక్క లడఖ్ సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తోంది. ఇంకొక వైపున మిలిటరీ వ్యవహారాల శాఖ (ఇది ముఖ్య సైన్యాధికారి బిపిన్ రావత్ నాయకత్వంలో పని చేస్తుంది) ఇటీవల మన సైనికుల పదవీ విరమణ వయస్సును పెంచుతూ, అదే సమయంలో వారి పెన్షన్‌ను తగ్గిస్తూ ప్రతిపాదనలను ముందుకు తెచ్చింది. ప్రస్తుతం 20 సంవత్సరాల సర్వీసు పూర్తి చేస్తే పూర్తి పెన్షన్‌కు అర్హత వస్తుంది. ఇప్పుడు చేసిన తాజా ప్రతిపాదనల ప్రకారం 20 సంవత్సరాల సర్వీసుకు 50 శాతం పెన్షన్ మాత్రమే వస్తుంది. 26 నుంచి 30 సంవత్సరాల సర్వీసుకు 60 శాతం, 31 నుంచి 35 సంవత్సరాలకు 75 శాతం, అంతకు మించి సర్వీసు చేస్తేనే 100 శాతం పెన్షన్ వస్తుంది. ఇంతవరకూ 20 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన సైనికోద్యోగులు పదవీ విరమణ చేయవచ్చు. కొత్త ప్రతిపాదనలలో వారికా అవకాశం లేదు. రిటైర్‌మెంట్ దాకా సర్వీసులో కొనసాగాల్సిందే. కల్నల్ హోదాకు ఇంతవరకూ 54 ఏళ్ళు రిటైర్మెంట్ వయస్సు. ఇప్పుడు దానిని 57కు, అలాగే బ్రిగేడియర్ హోదాకు 56 నుండి 59కి పెంచాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను త్రివిధ దళాల సిబ్బందీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు సోషల్ మీడియాలో సాగుతున్న చర్చలు సూచిస్తున్నాయి. సైన్యం లోని సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని తీవ్రంగా దెబ్బ తీసే ఇటువంటి ప్రతిపాదనలను మోడీ ప్రభుత్వం జనరల్ బిపిన్ రావత్ ద్వారా ఎందుకు ముందుకు తెచ్చినట్టు? యువ రక్తంతో నింపాల్సిన సైన్యంలో వృద్ధ నాయకత్వాన్ని ఎందుకు పెంచుతున్నారు? రక్షణ బడ్జెట్‌లో పెన్షన్ల నిమిత్తం ఖర్చు చేయవలసిన మొత్తం పెరుగుతోంది. అందువలన రక్షణ కొనుగోళ్ళ కోసం కేటాయింపులు తగ్గుతున్నాయి. ఈ కొత్త ప్రతిపాదనలను సమర్థించుకోడానికి ముందుకు తెస్తున్న వాదనలు ఈ తీరుగా ఉన్నాయి- "2015లో పెన్షన్ల కోసం రూ. 55,000 కోట్లు ఖర్చు చేస్తే అది కాస్తా ఇప్పుడు రూ. 1.33 లక్షల కోట్లకు పెరిగింది. అందువలన రక్షణ రంగానికి అవసరమైన కొత్త యుద్ధ నౌకలను, అధునాతన ఆయుధాలను, విమానాలను సమకూర్చుకోలేక పోతున్నాం. దేశం మొత్తం మీద 32 లక్షల మంది పెన్షనర్లు (కేంద్ర పరిధిలో) ఉంటే 16 లక్షల మంది రక్షణ రంగానికి చెందినవారే ఉన్నారు. కాబట్టి ఈ పెన్షన్ ఖర్చును తగ్గించుకోవడం అవసరం." మిలిటరీని ఆధునీకరించడానికి అదనపు నిధులు కావాలి. మన దేశం ప్రపంచంలోనే అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకుంటున్న దేశాలలో ఒకటి. అయితే ఈ ఆధునిక ఆయుధాలు చాలావరకు ఆటోమేటిగ్గా పని చేసేవి. అందుచేత వాటిని ఉపయోగించేందుకు తక్కువమంది సరిపోతారు. అంటే తగ్గించాల్సింది సైన్యాన్ని. అంతే తప్ప పెన్షన్లను కాదు. అదే విధంగా రిటైర్‌మెంట్ వయస్సును పెంచడంలో అర్థం లేదు. ద్రవ్యలోటు పెరిగిపోకుండా ఉండాలంటే ఖర్చు తగ్గించుకోవాలని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒత్తిడి చేస్తుంది. దానికి మోడీ ప్రభుత్వం తలొగ్గుతుంది. మరి ఖర్చు తగ్గించుకోవాలన్నప్పుడు మోడీ తన వ్యక్తిగత వినియోగానికి ఖరీదైన జెట్ విమానాలను కొత్తగా కొనుగోలు చేయడమెందుకు? దేశ రాజధానిలో బోలెడు ప్రజాధనం వృధా చేసి కొత్తగా పార్లమెంటు భవనం నిర్మించడం ఎందుకు? లక్షల కోట్ల రూపాయల కార్పొరేట్ రుణాలను మాఫీ చేయడమెందుకు? రక్షణ రంగంలో పెన్షన్లను కుదించడంతోబాటు డిఫెన్స్ క్యాంటీన్లను బాగా కుదించాలని, వాటిలో అమ్మే సరుకులను, ముఖ్యంగా విదేశీ సరుకులను బాగా తగ్గించాలని కూడా ప్రతిపాదించారు. ఇప్పుడు దేశంలో రిటైల్ అమ్మకాలు జరిపే సంస్థల్లోకెల్లా బాగా లాభాలను ఆర్జిస్తున్నది ఈ డిఫెన్స్ క్యాంటీన్లే. వాటి వార్షిక లాభం రూ. 200 కోట్లకు పైనే ఉంటుంది. రిలయన్స్ కన్నా, బిగ్‌బజార్‌ల కన్నా ఇది ఎక్కువ. అందుచేత వీటిని కుదించాలన్న ప్రతిపాదన ఎవరికి మేలు చేకూర్చడానికో స్పష్టం అవుతూనే వుంది కదా. జనరల్ రావత్ సరిహద్దుల్లో వుండి పోరాడే బృందాలకి, తక్కిన సైనిక విభాగాలకు మధ్య ఒక విభజన రేఖ గీసేందుకు కూడా పూనుకున్నారు. పోరాడని బృందాలకు అంతగా ప్రాధాన్యత లేదని రావత్ అభిప్రాయం. ఈ చర్చను లేవనెత్తడం వెనక కూడా మిలిటరీ సేవలను అందించే రంగం లోకి పెద్ద ఎత్తున విదేశీ సంస్థల ప్రవేశానికి అవకాశం కల్పించే ఉద్దేశ్యం ఉంది. సప్లై, మెయింటినెన్స్ పనుల్లో ఔట్‌సోర్సింగ్ ద్వారా జొరబడేందుకు చాలా అమెరికన్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. అమెరికాతో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ఈ ఒత్తిడులు బాగా పెరుగుతున్నాయి. మన రక్షణ బడ్జెట్‌ను ఇంకా పెంచాలని, అందులో కొనుగోళ్ళకు, ఔట్‌సోర్సింగ్ సేవలకు మరింతగా కేటాయింపులు పెంచాలని వస్తున్న ఒత్తిడులకు లొంగుతున్నందు వల్లనే మోడీ ప్రభుత్వం ఈ విధంగా అనాలోచితంగా వ్యవహరిస్తోంది. ఈ చర్యల వలన మన రక్షణ సిబ్బంది ఆత్మస్థైర్యం, పాటవం దెబ్బతినిపోతాయి. అంతకంతకూ అమెరికన్ కాంట్రాక్టర్లపై మన రక్షణ కోసం ఆధారపడే దుస్థితి దాపురిస్తుంది.

# కొత్త విధానంతో విద్య వినాశనం

పాలకులు విద్యావ్యవస్థను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు పూనుకున్నారు. అందులో భాగంగానే నూతన విద్యా విధానం%--%2020 ప్రైవేట్ విద్యావ్యాపారాన్ని అరికట్టడానికి ఎలాంటి హామీ ఇవ్వలేదు. పైగా ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తామని ప్రకటించింది. ప్రైవేటు విద్యాసంస్థలు వాటంతటవే ఫీజులు నిర్ణయించుకొని విద్యార్థుల నుంచి వసూలు చేసుకునేందుకు కొత్త విధానం అనుమతిస్తూ విద్యావ్యాపారాన్ని బహిరంగంగా ప్రోత్సహిస్తున్నది. విదేశీ యూనివర్సిటీలు మనదేశంలో తమ విభాగాలను స్థాపించేందుకు, ఉన్నత విద్యారంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇస్తోంది. 2024 వరకు ప్రజలు అందరికీ విద్యను అందిస్తామని ప్రగల్భాలు పలుకుతున్న ఈ నూతన విద్యావిధానం కామన్ స్కూల్ ఆవశ్యకత ఊసే ఎత్తలేదు. వైద్యవిద్యలో అశాస్త్రీయమైన ఆయుర్వేదం, యునాని వంటి వాటిని అనుమతించింది. వివిధ యూనివర్సిటీలలో పీజీ స్థాయి జ్యోతిష్యం, వాస్తుశాస్త్ర కోర్సులు నిర్వహించడానికి కూడా అనుమతించింది. తద్వారా విద్యారంగ కాషాయీకరణకు పూనుకున్న పాలకులు విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలన్న కొఠారి కమిషన్ సిఫారసులను విస్మరించింది. పేద విద్యార్థులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు విద్యను నిరాకరించే ఈ కొత్త విద్యావిధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. కేంద్ర పాలకులను అనుసరిస్తున్న తెలంగాణ, ఆంధ్ర ప్రభుత్వాలు న్యూ ఎడ్యుకేషన్ పాలసీని అమలుపరిచేందుకు సంసిద్ధమయ్యాయి. అందులో భాగంగానే తెలంగాణలో ప్రైవేట్ యూనివర్సిటీల స్థాపనకు అనుమతి ఇచ్చారు. ఇవి ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే ప్రారంభమయ్యాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీల స్థాపనకు అనుమతించి తక్షణ ఏర్పాటును పర్యవేక్షించేందుకు ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ సర్కారు నిచ్చెన మెట్ల కులవ్యవస్థను కాపాడే గురుకులాలను కోకొల్లలుగా స్థాపిస్తోంది. బిఎడ్, బిటెక్ వంటి వివిధ కోర్సుల ఫీజులను విపరీతంగా పెంచుతూ పేదవిద్యార్థుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తోంది. దేశ ఆర్థికరంగంలో విదేశీ ఫైనాన్స్ పెట్టుబడి పెరిగి సంక్షోభం నెలకొన్న తరుణంలో విద్యారంగాన్ని హిందూత్వీకరించడం ద్వారా విద్యార్థులు, ప్రజల నుంచి ప్రతిఘటన రాకుండా చూసే కుట్రలో భాగంగానే కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెడుతున్నారు. విద్యావ్యవస్థకు వినాశకరంగా పరిణమించే ఈ కొత్త విధానానికి వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామిక, శాస్త్రీయ, కామన్ స్కూల్ విద్యావిధానం కోసం ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉంది.

# నాగార్జునసాగర్ అసెంబ్లీ బరిలో
# నా కుమారుడే పోటి చెస్తాడు:జానారెడ్డి



తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక జరగనుంది. దీంతో అన్నిపార్టీలు ఇప్పుడు ఆ ఎలక్షన్‌పై దృష్టి పెట్టాయి. టీఆర్ఎస్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య హఠాన్మరణంతో నాగగార్జున సాగర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక తప్పనిసరి అయ్యింది. నోముల నర్సింహయ్య ప్రాతినిథ్యం వహించిన నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలోనే ఉప ఎన్నికలు జరగనున్నాయి. రానున్న రెండు నెలల్లో అక్కడ బై ఎలక్షన్స్ నిర్వహించే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

దీంతో ఇప్పుడు అందరి దృష్టి జానారెడ్డిపై పడింది. సుదీర్ఘకాలం పాటు నాగార్జున సాగర్ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించారు జానారెడ్డి.. ఎన్నో కీలక పదవులను అధిష్టించారు. గత ఎన్నికల్లో నోముల చేతిలో ఓటమిపాలయ్యారు. ఇప్పుడు నోముల మృతితో ఉప ఎన్నిక తప్పని పరిస్థితి. దీంతో.. మరోసారి జానారెడ్డి పోటీ చేయడం ఖాయమని అంతా భావించారు. అయితే ఇలాంటి సమయంలో జానారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఉప ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు జానారెడ్డి.

ఈసారి నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో తన కుమారుడు పోటీ చేస్తారని వెల్లడించారు. రెండేళ్ల కోసం తాను పోటీచేసి ఏం లాభం అని ప్రశ్నించారు జానారెడ్డి. ఎన్నికల్లో పోటీచేయనని గతంలోనే చెప్పానని.. రాహుల్ గాంధీ వచ్చి చెప్పినా తన నిర్ణయం మారబోదన్నారు. ఇక, పార్టీ మార్పు వార్తలపై స్పందించిన ఆయన.. పార్టీని విడిచివెళ్లాల్సిన అవసరం తనకు లేదని వ్యాఖ్యానించారు. మీడియా ఈ ప్రచారం చేస్తుందన్నారు. పీసీసీ ఎవరన్న నిర్ణయం హైకమాండ్ తీసుకుంటుందన్నారు. పార్టీ తన ఇష్ట ప్రకారం పీసీసీని నియమిస్తుందన్నారు. తన అభిప్రాయాన్ని ఠాకూర్‌కు చెప్పానన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రజా పాలన :** అశ్వారావుపేట మండలంలోని ఉట్లపల్లి, జమ్మిగుడెం గ్రామ పంచయతీల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అశ్వారావుపేట మండల ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రేడ్ 1రు.1888 గ్రేడ్ 2 రు.1868 ప్రభుత్వం యార్పటు చేసిన ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం గ్రేడ్ 1రు.1888,గ్రేడ్ 2 రు.1868రూపాయలకు ప్రభుత్వం కొంటుందని, ఆకరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని, రైతులు కూడా తేమ శాతం 17% వుండేలా చూసుకోవాలి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా ప్రసాద్, సోసైటి చైర్మన్ నూతక్కి నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ చిన్నం సెట్టీ సత్యనారాయణ, డైరెక్టర్, పార్థ సారథి, సీతారామరాజు, సర్పంచ్ జ్యోత్స్న భాయ్, సత్యవేని వుట్లపల్లి సెక్రెటరీ శ్యామ్, మనేపల్లి విజయ్ కుమార్, రాయుడు, అయా గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యంతోనే నిజమైన అభివృద్ధి బెల్లం ఉమా



**పాలేరు ఖమ్మం రూరల్ డిసెంబర్ 10 ప్రజాపాలన :** ఖమ్మంరూరల్ మండలం పేద్దతండపంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించిన ప్రత్యేక అధికారి టీవీ ఎల్ ఎన్ శాస్త్రి ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హాజరై రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం తోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని.. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కృషి చేద్దామని.. మండల పరిషత్తు ద్వార తనవంతు భాజ్యత నిర్వర్తిస్తనని తేలిపారు. రేద్యనాయక్ మాట్లాడుతూ కార్పోరేషన్ లో వీలనమైన రోజునుండి సమశ్యలూ తిష్ట వేసి ఉన్నాయని వాటిని త్వరి తగతిన పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయుడు పేట గ్రామ వాసులు ..తమ వైకుంఠ ధామం చేత్తతో నిండి ఉందని వైకుంఠధామాన్ని తోందరగా మంజురుచేయాలని గ్రామంలో డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు ప్రత్యేక అధికారి, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ సాద్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## రేపటి ఎమ్మార్పీఎస్ సదస్సును విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రేగుంట మహేష్



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపా లన):** రేపు 12 వ తేదీన హైదరాబాద్ జి.వి.ఆర్ గార్డెన్ బోయినపల్లిలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి ఎమ్మార్పీఎస్ సదస్సును నాయ కులు విజయవంతం చేయాలని ఎమ్మార్పీ ఎస్ కొమురం భీం ఆసిఫాబా ద్ జిల్లా నాయకుడు రేగుంట మహేష్ మాదిగ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సులో ఎస్సీల వర్గీకరణ, సామాజిక తెలంగాణ రాష్ట్రసాధనపై చర్చ జరుగుతుందని తెలిపారు. తెలంగాణలోని జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు, జాతీయ కమిటీల నిర్మాణం జరుగుతుందన్నారు. ఇట్టి సదస్సుకు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు శనివారం హైదరాబాద్ లో జరిగే సదస్సు కు తప్పకుండా సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మోడల్ స్కూల్ 6 తరగతి ఎంపిక జాబితా విడుదల

### 14,15, తేదీలలో ధృవపత్రాల పరిశీలన : ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన):** జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలు ఆరవ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన ఫలితాలు, ఎంపిక జాబితాను విడుదల చేసినట్లు కాల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 27వ తేదీన నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ఆధారంగా మొత్తం 100 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు, ఎంపికైన విద్యార్థులు ఈ నెల 14, 15, తేదీలలో ఒరిజినల్ ధ్రువ పత్రాలతో(టి సీ, బోనఫైడ్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు రెండు ఫోటోలతో ) పాటు రెండు సెట్లు జిరాక్స్ లతో ధ్రువ పత్రాల పరిశీలనకు కోవిడ్ నిబంధనలను వాటితో హాజరు కావాలని సూచించారు. నిర్ణీత సమయంలో హాజరుకాని విద్యార్థుల అడ్మిషన్ను రద్దు చేయబడుతుంది అచేయబడుతుందన్నారు. ఎంపికైన జాబితాను పాఠశాల నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచామన్నారు.

# పోలీస్ స్టేషన్ల నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాపా లన :** లక్ష్మీదేవిపల్లి మరియు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ల నూతన భవన నిర్మాణాలకు జిల్లా ఎస్పీ సునీల్ దత్ ఐపిఎస్ భూమి పూజలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ కొరకు ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద ప్రభుత్వం నుండి కేటాయించ బడిన స్థలంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొ న్న ఎస్పీ అనంతరం సుజాతనగర్ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మా ణ పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో (09) పోలీస్ స్టేషన్ల నిర్మా ణాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే ఈ రోజు ఈ రెండు పోలీస్ స్టేషన్ల భవన నిర్మాణాలకు పనులను మొదలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నిర్మాణాలను చేపట్టడం జరుగుతుం దని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి.కిష్ట య్య, ఎస్బి ఇన్స్పెక్టర్లు రవి,బాలాజీ చుంచుపల్లి సీఐ గురుస్వామి, కొత్తగూడెం వన్టౌన్ సిఐ రాజు, టూటౌన్ సీఐ సత్యనారాయణ, జూలూరుపాడు సీఐ నాగరాజు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ కె.ధమరుకేశ్వరరావు, లక్ష్మీదేవిపల్లి ఎమ్మార్వో భద్రకాళి, సుజాతనగర్ ఎమ్మార్వో నాగరాజు, ఎస్సైలు అం జయ్య, శ్రీనివాస్,అరుణ, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీని వాసరావు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల వార్తలు మర్చిపోలేని జ్ఞాపకాలు



**మర్పల్లి : డిసెంబర్ 10 ప్రజా పాలన-:** సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు పనిచేస్తున్న జర్నలిస్టులకు అవమాన పరచడం చాలా దురదృష్టకరమని పలువురు నాయకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్చెరు ఎమ్మెల్యే ఓ విలేకరి పై అసభ్యకరంగా మాటలు మాట్లాడ డం వలన జర్నలిస్టులందరికీ దొంగ పోటు పొడిచిన అవమానం జరిగిందని అన్నారు పనిచేస్తున్న విలేఖర్లకు పటాన్చెరు నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధుల కోసం పనిచేస్తున్న పత్రిక విలేకరులకు నిజాయితీ విషయాలు రాయడం వలన చేతులు కాళ్ళు విరగొట్టడం స్థానిక ఎమ్మెల్యే ఎంతవరకు న్యాయమని విద్దూరంగా ఆగ్రహం వ్యక్తం చేశారు సమాజాన్ని న్యాయం కోసం నడిపించే ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న పత్రిక విలేకరులపై దుష్టమైన మాటలు మాట్లాడడం వ్యతిరేకమని విలేకర్ల ప్రజా సంఘాలు మండి పడుతున్నారు సమాజంలో మార్పు తీసుకురావడం కోసం పనిచేస్తున్న విలేకర్ల బ్రతుకులు బాగుపడాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓటు నమ్ముకుంటారు అదే అదే ఓటును అమ్ముకొని వారి చేతి కింద బానిసలుగా బతుకుతారని సంబంధిత నాయకులు గుర్తు చేశారు కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగాన్ని హక్కుల కోసం చదివి పోరాడిన వ్యక్తి జ్ఞానవంతులవుతారని ముఖ్య ప్రయత్నం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలియజేసినట్లు తెలిసింది మార్పు రావాలంటే పత్రికలు ఏకధాటిగా పనిచేయాలని గుర్తుచేశారు హక్కులకోసం పోరాటం వీధి విధంగా ఉండాలని తెలంగాణ లోని తదితర మండల ప్రజలు కోరుకుంటున్నారు వెనుక పడుతున్న సమస్యలను పబ్లిక్ లోకి తీసుకువచ్చి ముందుండి నడిపించే పత్రిక విలేకరులకు అవమాన పరిచినట్లు ఆవేదనచెందారు. భారత రాజ్యాంగంలో రచించిన పద్ధతిని పత్రికా విలేకరులు రాసిన విధానాన్ని చులకనగా చూడడం ఎంత విద్దూరమని ప్రజా సంఘాలు చదువుతున్న పాఠకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పత్రికా విలేకరులు అన్నారు మిత్రమా ఆలోచించండి పత్రిక లేని బ్రతుకు ఓట్లు లేని ప్రభుత్వం ఎందుకని మర్పల్లి లోని వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు పనిచేస్తున్న శాసనసభ్యులకు గుణపాఠం నేర్పారు ఈ క్రమంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని గౌరవ శాసన సభ్యులు ఎమ్మెల్యే గారికి మండల పత్రిక విలేఖరులు ప్రశ్నిస్తున్నారు

## గోయానా గ్రామ ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ

### "వసుధ సంస్థ సహకారంతో పోలీసుల ఆధ్వర్యంలో పంపిణి




**ఆసిఫాబాద్ జిల్లా పరిస్థితి (ప్రజాపా లన) :** జిల్లాలోని తిర్యానీ మండల కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరం లో ఉన్న మారుమూల గ్రామమైన గోయనా గ్రామములోని 200 మంది ఆదివాసీ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే బి ఆసిఫాబాద్ జిల్లా అదనపు ఎస్పీ వై వి ఎస్ సుదీంద్ర పాల్గొని మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల రక్షణ తో పాటు, ప్రజల కష్టసుఖాలలో కూడా పాలు పంచుకుంటారని అన్నారు. అనేక సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొంటారన్నారు. అసాంఘిక శక్తులకు ఆదివాసీలు అవకాశం ఇవ్వకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. త్వరలో పోటీపరీక్ష లకు సన్నద్ధమయ్యే యువకులకు ఆసిఫాబాద్, జైనూర్, లలో శిక్షణ ఏర్పాటు చేస్తామని, ఆదివాసీ యువకులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తిర్యాని మండలంలో రాష్ట్రంలో కన్నా చలి ఎక్కువగా నమోదు అవు తుండడంతో అటవీ ప్రాంతంలోని ఆదివాసి వృద్ధులకు వివిధ సంస్థల వ్యక్తుల సహకారంతో తిర్యాని పోలీసుల ఆధ్వర్యంలో దుప్పట్లు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పితో పాటు ఆసిఫా బాద్ డీఎస్పి అచ్చేశ్వర్ రావు, రెబ్బెన సీఐ సతీష్ కుమార్, బిర్యానీ ఎస్సై రామారావు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్ష పదవి నాదే: కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్ష పదవి తనదేనంటూ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంటకరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్ష పదవి ఎవరికి వస్తుందో నాలుగు రోజుల్లో ప్రజలే చూస్తారని ఏబీఎన్‌తో మాట్లాడుతూ చెప్పారు. అధ్యక్షుడి నియామకం విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అన్నారు. పీసీసీ అధ్యక్ష పదవి రాకపోయినా తాను మాత్రం బీజేపీలో చేరేది లేదని మరోసారి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తనది కాంగ్రెస్ రక్తమని, పార్టీలు మారే సంస్కృతి తనది కాదని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడికి కావాల్సిన అన్ని అర్హతలు తనకు ఉన్నాయన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తాను.. పీసీసీ అధ్యక్ష పదవి ఇస్తే వైఎస్సార్ మాదిరి గ్రామగ్రామాన పాదయాత్ర చేసి కాంగ్రెస్‌ను గెలిపిస్తానని చెప్పారు. 'కాంగ్రెస్‌లో గ్రూపులు ఉన్నాయి కదా?' అని ఏబీఎన్ ప్రశ్నించగా.. టీఆర్ఎస్‌లో కూడా గ్రూపులు ఉన్నాయని సమాధానం ఇచ్చారు. కేటీఆర్‌తో పాటు ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ కూడా ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నాడని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## 16న తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 ( ప్రజాపాలన ) :** ఈ నెల 16న తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం జరుగనున్నదని గురువారం ఎమ్మెల్యే వర్గీయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తదితరులు జూనియర్ కాలేజ్ గ్రౌండ్ స్థలాన్ని పరిశీలించారని అన్నారు. 16 డిసెంబర్ బుధవారం రోజు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ నిర్వహించనున్నామని పేర్కొన్నారు. తాండూరు పట్టణం లోని జూనియర్ కళాశాల గ్రౌండ్లో సాయంత్రం 7 గంటలకు అయ్యప్ప స్వామి మహాపడి పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని అయ్యప్పస్వాములతో పాటు ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## తలసేమియా బాధితులకు ఉచిత రక్త దాన శిబిరం



**పాలేరు ఖమ్మం రూరల్ మండలం, డిసెంబర్ 10 ప్రజా పాలన :** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా, ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్ లోని అవేర్ హాస్పిటల్స్‌లో ప్రముఖ న్యాయవాది డా మద్ది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తలసేమియా బాధితులకు ఉచిత రక్త దాన శిబిరం నిర్వహించారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా కూరపాటి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ, తలసేమియా బాధితులను ఆదుకోవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని, తలసేమియా బాధితుల కోసం మద్ది, రక్త దాన శిబిరం నిర్వహించటం అభినాదనీయమని, ప్రస్తుతం 30 వ సారి బ్లడ్ ఇవ్వడం చాల గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమములో పలువురు రక్త దాతలు, స్వచ్ఛందంగా రక్త దానం చేసారు. కార్యక్రమములో అవేర్ హాస్పిటల్స్ మెడికల్ ఆఫీసర్, డా హరి రమేష్, ఏవో కొత్త కోటిరెడ్డి, భూక్యా సురేష్ నాయక్, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులను సకాలంలో గుర్తించాలి



**మధిర, డిసెంబర్ 10 ప్రజా పాలన :** ఇండియా హైపర్ టెన్షన్ కంట్రోల్ ఇనిషియేటివ్ ప్రోగ్రాం (IHCI)లో భాగంగా WHO అధికారి డాక్టర్ సురేష్ కుమార్ CVHO-WHO ఆధ్వర్యంలో phc మాటూరు పేట, దెందుకూరు వైద్య సిబ్బందికి BP, Sugar, cancer (NCD) లైఫ్‌స్టైల్ వ్యాధులు సకాలంలో గుర్తించి వారికి తగిన వైద్య సదుపాయం ఆరోగ్య సలహాలు మందుల కార్డు ఇచ్చి గ్రామాలలో బీపీ బీపీ ని షుగర్ వ్యాధులను ఇప్పుడు బీపీ వారు వందకి 20 మంది షుగర్ వారు వందకి పదిమంది ఉన్నారు. రాబోయే రోజులలో వీరిని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 30 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ హాస్పటల్ లో బిపి షుగర్ నోటి క్యాన్సర్ బెస్ట్ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార కేన్సర్ పరీక్షలు సకాలంలో చేయించుకుని హెల్త్ కార్డు తీసుకుని మందులు వాడుకోవలసినదిగా డాక్టర్ సురేష్ కుమార్ గారు తెలియపరచగలరు. డాక్టర్ వెంకటేష్ డాక్టర్ నాగరాజు అధికారి సత్యనారాయణ ఆరోగ్య పర్యవేక్షకులు భాస్కర్ రావు సుబ్బలక్ష్మి మరియా రాణి లంకా కొండయ్య స్టాఫ్ నర్స్ మార్తమ్మ అందరూ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు



**మధిర, డిసెంబర్ 10 (ప్రజాపాలన) :** రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఆంజనేయులు, వినోద్ రావు, కోటారెడ్డి, చంద్ర శేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో దశల వారీగా జరుగుతున్న పోరాటంలో భాగంగా ఈరోజు పాఠశాల స్థాయిలో నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలియజేసే కార్యక్రమంలో భాగంగా స్థానిక టీవీయం ఉన్నత పాఠశాల నందు వారు మాట్లాడుతూ, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో 2018 మే నెలలో చర్చలు జరిపి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఎంతోమంది ఉపాధ్యాయులు పదోన్నతి పొందకుండానే రిటైర్డ్ అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని, పండిట్, పిఈటీ అప్ గ్రెడేషన్ అమలు చేయాలని, పీఆర్సీ నివేదిక తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సు 61 సంవత్సరాలకు పెంచాలని.. మిగతా అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నెల 14 వ, తేదీన జిల్లాస్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, అప్పటికీ ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నాలు ప్రారంభించకుంటే ఈ నెల 29 న, రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ లో వేలాదిమంది ఉపాధ్యాయులతో నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమ శంకరరావు, లాల్ అహ్మద్, ఇబ్రహీం, సంఘమేశ్వర రావు, రాజు, డి.రమేష్, ఆర్.రమేష్, విజయ భాస్కర్ రెడ్డి, బిక్కం, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వివాహానికి 20 వేల ఆర్థిక సహాయం

## మాజీ ఎం.పీ.పీ పొనుగోటి శ్రీనివాసరావు



**వెల్గటూర్, డిసెంబర్ 10 (ప్రజాపాలన) :** వెల్గటూర్ మండలం పాత గూడూర్ గ్రామానికి చెందిన నీరజ వివాహానికి 20 వేల రూపాయల బుధవారం ఆర్థిక సహాయాన్ని మాజీ ఎం.పీ.పీ పొనుగోటి శ్రీనివాసరావు అందించారు. పాతగూడూర్ గ్రామంలో పేద ఇంటి ఆడబిడ్డ చింతల శంకరయ్య శంకరమ్మ మనమరాలు ఆయన నీరజ వివాహానికి మాజీ ఎం.పి.పి తె.రా.స రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాస రావు అనుచరులతో ఇరువై వేల 20000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ కొంగల చంద్రారెడ్డి తో పంపించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు ఇతర గ్రామ ప్రజల శ్రీనివాస రావు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత గూడూర్ మాజీ సర్పంచ్ కొంగల చంద్ర రెడ్డి టి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల రవి కుమార్, ఉప సర్పంచ్ జగటి తిరుపతి, వార్డ్ నెంబర్లు గంగాధర్, మల్లేశం, టి.ఆర్.ఎస్ నాయకులు కోట శ్రీశైలము పద్మశాలి సంఘం అధ్యక్షులు పెంట శ్రీనివాస్, చింతకింది అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 22వ సాయి ఎక్సలెంట్ స్కూల్ వార్షికోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం జూలూరుపాడు ప్రజాపాలన న్యూస్:** మండలంలోని సాయి ఎక్సలెంట్ స్కూల్ 22వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోడ్డు,భవనాలు కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ మరియు సాయి ఎక్సలేంట్ స్కూల్ వ్యవస్థాపకులు గొల్లమందల రమేష్ మరియు సాయి ఎక్సులేంట్ స్కూల్ కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణ ప్రసాద్ పాల్గొని ఈ సందర్భంగా కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కరోనా కారణంగా స్కూల్ వార్షికోత్సవం స్కూల్ విద్యార్థులు లేకుండా జరుపుకోవడం చాలా బాధాకరమని అయినప్పటికీ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ స్కూల్ చుట్టుపక్కల తక్కువ మంది విద్యార్థులతో జరుపుకోవడం జరిగిందన్నారు గత నాలుగు సవత్సరాల నుండి నవోదయ,గురుకులం పాఠశాల ప్రవేశ పరీక్షలో సాయి ఎక్సలెంట్ స్కూల్ లో కోచింగ్ పొందిన విద్యార్థులకు ఎక్కువ సీట్లు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు కేవలం పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నవోదయ, గురుకుల పాఠశాలలో విద్యార్థుల కు సీట్ వచ్చే విధంగా కోచింగ్ ఇవ్వడంతోపాటు ఈ నెలలో వచ్చిన గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షలో 65 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 53 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో సీట్ సాధించారు అదేవిధంగా జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థలకు సీట్ రావడం ఎంతో గర్వకారణమన్నారు అదేవిధంగా రమేష్ మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్ వార్షకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో సంతోషకరమని సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థులు, నవోదయ,గురుకుల పాఠశాల కొంచింగ్ విద్యార్థులు ప్రతి సంవత్సరం పోటీ పరీక్షల్లో ఎ విద్యార్థులు ఎక్కువ సీట్లు సాధించడం సంతోషకరమన్నారు అదేవిధంగా ఈ స్ఫూర్తి తో ప్రస్తుతం ఈ సంవత్సరం కూడా విద్యార్థులు మరిన్ని సీట్లు సాధించే విధంగా కోచింగు ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్&బి అధికారి శ్రీనివాస్, జస్వంత్,ఉపాధ్యాయులునవ్య,నాబీనా, శాంతమ్మ పాల్గొన్నారు.

# చక్రతీర్థంతో ముగిసిన కార్తీక మాసం పెద్ద జాతర





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 ( ప్రజాపాలన ) :** కరోన విజృంభిస్తున్న ప్రస్తుత కష్ట కాలంలో కార్తీక మాసం పెద్ద జాతర ఉత్సవాలు బోసిపోయాయి. స్వామివారికి మొక్కులు చెల్లించుకునే అదృష్టానికి కూడా నోచుకోలేదు భక్తులు. జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్త జనంతో కిటకిటలాడేవి. జాతర ఉత్సవాలను తిలకించేందుకు సమీప ప్రాంతాల భక్తులే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర భక్తులు కూడా తండోపతండాలుగా తరలి వచ్చేవారు. కరోన మహమ్మారి నిబంధనల కారణంగా శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయం నిర్వాహకులు ఎండోమెంట్ అధికారులు దైవ దర్శనానికి భక్తులు రావద్దని పలు మార్లు సూచనలు చేశారు. వారం రోజుల పాటు స్వామివారికి ఏకాంతంగా ఆలయ అర్చకులు పూజా కైంకర్యాలు నిర్వహించారు. గురువారం కార్తీక మాసం పెద్ద జాతర ఉత్సవాలకు చివరి రోజు కావడంతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు అనంతగిరి పంతులు రాఘవేందర్ పంతులు స్వామి వారికి చక్ర తీర్థ స్నానం చేయించారు.

వేద మంత్రోచ్చారణలతో స్వామి వారకి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీక మాసం పెద్ద జాతర ఉత్సవాలకు దూరమైన భక్తులు అందరు శుక్రవారం నుండి స్వామి వారిని దర్శించుకోవచ్చని ఆలయ పౌండర్ సభ్యులు ఎన్.పద్మనాభం ఈవో శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు భౌతిక దూరం పాటించి మాస్కులు విధిగా దరించాలని సూచించారు. ఈ ఉత్సవాలు ఏంకాంతంగా జరుపుకొనుటకు సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## సోనియా గాంధీ భారత దేశానికి చేసిన సేవలు మరువలేనివి

## కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్, డిసెంబర్ 10 (ప్రజాపాలన) :** వెల్గటూర్ మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షులు తాటిపర్తి శైలజ రెడ్డి, స్థానిక సర్పంచ్ మేరకు మురళి గౌడ్, ఉప సర్పంచ్ గుండేటి సందీప్ రెడ్డి, జిల్లా నాయకులు గుండేటి జితేందర్ రెడ్డి యువ నాయకుడు గంద్ర శ్రీకాంత్ రావు, సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు గోల్ల తిరుపతి, బందెల ఉదయ్ కుమార్, కొండాపూర్ ఉపసర్పంచ్ సింగతి వెంకటస్వామి, చెగ్యాం ఎం.పి టి.సి తిరుపతి,మెరుగు నరేష్ గౌడ్, జూపాక ప్రవీణ్ కుమార్, దావుల శశి, కొండ లక్ష్మీనారాయణ, గుమ్ముల అజయ్, కస్తూరి తిరుమలేష్, పూదరి రవి, పోలోజు శ్రీనివాస్, గుమ్ముల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీరుపూర్ మండల సర్వసభ్య సమావేశం

## సమయపాలన పాటించని అధికారులు

## సమస్యలను గాలికి వదిలేసిన ప్రజాప్రతినిధులు

**బీరుపూర్, డిసెంబర్ 10 (ప్రజాపాలన):** బీరుపూర్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మసర్తి రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు మొదలు కావల్సింది. కానీ అధికారులు ప్రజా ప్రతినిధులు రిని అడిగి ప్రజల సమస్యలు తీర్చవల్సిన గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు లేనప్పుడు సమస్యలు ఎలా తున్న సమయంలో సంతలో సరుకు అన్నట్టు అధికారులు రావడం పోవడంతో సమావేశమే సమస్యగా







కొంతమందితో 12:15 గంటలకు మొదలుకావడంతో 5 గురు అధికారులు 5 గురు ప్రజా ప్రతినిధులతో మొదలు పెట్టారు. సర్పంచులు లేరు అధికారులు లేరు నత్తనడకన మొదలైన సమావేశంలో వ్యవసాయ శాఖ తో మొదలైన సమావేశం రైతు సమస్యలపై అడిగే ప్రజా ప్రతినిధులు లేరు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారిని అడిగి ప్రజల సమస్యలు తీర్చవల్సిన గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు లేనప్పుడు సమస్యలు ఎలా తిరుతాయో సమస్యగా మారింది. 3 నెలలకోసారి నిర్వహించుకొనే మండల పరిషత్తు సమావేశం ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజల సమస్యలు గ్రామ అభివృద్ధి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన్నప్పుడు ప్రభుత్వం దృష్టికి అధికారి తీసుకువెల్లుతాడు. కానీ సమావేశంలో కనబడడం లేదు. సమావేశం జరుగుతున్న సమయంలో సంతలో సరుకు అన్నట్టు అధికారులు రావడం పోవడంతో సమావేశమే సమస్యగా మారింది. మరి.. లోపం ఎక్కడ? అధికారులను మోటువేషన్ చేయడం లో ఎంపీడీవో లోపమా... ప్రజాప్రతినిధులకు ప్రజా సమస్యలను తీర్చడం లో వారిపై ఇంట్రస్టు మందగించిందా అని సమావేశంలో స్పష్టంగా అర్థం అవుతుంది. వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు ఎంపీడీవో మల్లారెడ్డి ఎంపివో రాజమౌళి పాల్గొన్నారు.

# విలేకరిపై దుర్భాషలాడిన వారిని కఠినంగా శిక్షించాలి





**అశ్వారావుపేట, ప్రజా పాలన :** పట్టణంలో గురువారం రోజున పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విలేకరిని సభ్య సమాజం తలదించు కునే విధంగా దూషించుట ను నిరసిస్తూ అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డు తోకల హరీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేసి, టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి, బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట పట్టణం లో నిరసన ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ చల్లా ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రెస్ క్లబ్ చైర్మన్ తోకల హరీష్ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న అవినీతిపై ప్రశ్నించాల్సిన కనీస బాధ్యత జర్నలిస్టులకు ఉందని అటువంటి జర్నలిస్టుల పై రోజురోజుకు దూషణలు దాడులు పెరుగుతున్నాయని, ప్రభుత్వాలు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడం వలన ప్రశ్నించాల్సిన గొంతులను నొక్కెందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇంత జరుగుతున్నా ప్రభుత్వాలకు చీమ కుట్టినట్టుగా కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. నిత్యం ఎక్కడో ఒక చోట జర్నలిస్తులకు అదిరింపులు బెదిరింపులు సాధారణమైపోతున్నాయని, రాజ్యాంగంలో నాలుగవ మూలస్థంభం గా మీడియా ఉన్నదని ఇటువంటి మీడియాను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందని వారు తెలిపారు. జర్నలిస్టుల రక్షణకై ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి కఠినంగా అమలు జరపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, వెంటనే ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు సంతోష్ పై దూషణలకు దిగి చంపుతామని బెదిరించిన పటాన్ చెర్వు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేసి టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కురిసెట్టి నాగబాబు నాయుడు, కోశాదికారి బండి సురేష్,గౌరవాధ్యక్షులు కలపాల శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు సీమకుర్తి శ్రీనివాస రావు,మాసాబత్తుల రాము,హజరత్ అలీ,దాసరి శ్రీను,అప్పారావు,ఉదయరాఘవేంద్ర,కొర్రి వెంకటేశ్వరరావు, పెనుగొండ సత్యనారాయణ,రాజేష్,గుంట్రు సూర్య,కలపాల శ్రీను,కుమార్ రాజా, ఇబ్రాహీం,మెట్ట వెంకటేష్,రమేశ్ నాయుడు,కలపాల రాజు, నయీమ్, కనకరావు,నరాల శంకర్,మెట్రో శ్యామ్,మనోజ్ కుమార్,నందు పాల్గొనారు.

# ఘనంగా ఖమ్మం రూరల్ ఎంపిపి పుట్టినరోజు వేడుకలు



**పాలేరు ఖమ్మం రూరల్ డిసెంబర్ 10 ప్రజాపాలన :** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బేల్లం.ఉమావేణు గోపాల్ జన్మదినవేడుకలు గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని నాయకులు, కార్యకర్తల మధ్య జరుపుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముఖ్య నాయకులు సమక్షంలో కేక్ కట్ చేసి పంచడం జరిగింది. ఉమావేణుగోపాల్ జన్మదినం సందర్బంగా మండలం లోని మహిళలు.. ప్రజలు కార్యకర్తలూ..నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మంజిల్లా యువమోర్చా అధ్యక్షుడిగా అనంతు,ఉపేందర్

**ఖమ్మం నేలకొండపల్లి, డిసెంబర్ 10 ప్రజాపాలన :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా అనంతు,ఉపేందర్ గౌడ్ నియామకం నేలకొండపల్లి మండల పరిధిలోని బోదుల బండ గ్రామానికి చెందిన అనంతు ఉపేందర్ ను భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు అనంతు ఉపేందర్ గౌడ్ 2012 లో కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యం లో భారతీయ జనతా పార్టీలో జాయిన్ అయ్యారు బిజెపి పలు సంఘ సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపి పాటలు జరిగింది.మొదట గ్రామ అధ్యక్షుడు గా.నేలకొండపల్లి యూవమోర్చా అధ్యక్షుడు గా జిల్లా కోశాధికారి గా.మొన్న జరిగిన బోదులబండ గ్రామపంచాయతీ 11 వ వార్డ్ మెంబర్ గా కొనసాగుతున్నారు. చెర్వుమాధరం ఎంపీటీసీ.గా పోటీ చేశారు. చదువు : డిగ్రీ విద్యార్థి సమయంలో విద్యార్థులు సమస్యల పై యూవత సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారు. ఆయన కరోనా సమయంలో బోదులబండ గ్రామ ప్రజలకు నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయటం మాస్కులు శానిటైజర్ లు కూరగాయలను అందజేశారు అంతేకాక భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా



నేలకొండపల్లి మండల కేంద్రంలో పలు కార్యక్రమాలను ఆయన నిర్వహించారు ఈ సందర్భంగా అనంతు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారికి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్ గారికి నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు నున్న రవి గారికి కనమర్లపూడి ఉపేందర్ గారికి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్న.. నేలకొండపల్లి మండలం లో ఖమ్మం జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాలు తప్పకుండాచేస్తాను రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతానని ఆయన చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అందుకే రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని అందుకు ఉదాహరణ దుబ్బాక ఎన్నిక హైదరాబాదులోని జిహెచ్ఎంసి ఎన్నికలని ఆయన చెప్పారు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పతనమవుతుందని 2023 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మార్పు కోసం ప్రజలు భారతీయ జనతా పార్టీని నమ్ముతున్నారు అని తెలియజేశారు

# పొట్ట అంతా హాయిగా... ఇక.. కొవ్వెక్కదు!



ఎంతసేపూ, కడుపులోంచి వస్తున్న శబ్దాలవైపే మనసు వెళుతుంటే, ఎదురుగా ఉన్నది ఏం కనపడుతుంది! ఎదుటివాళ్లు చెప్పేది ఏం వినపడుతుంది! నిరంతరం మలబద్ధకంతో సతమతమయ్యే వారి పరిస్థితి ఇలాగే ఉంటుంది మరి! మనం తీసుకునే ఆహారం ఎంత గొప్పదైనా కావచ్చు. అందులో ఏదో ఒక మోతాదులో వ్యర్థాలు లేకుండా ఉండవు కదా! అ వ్యర్థాలన్నీ ఎప్పటికప్పుడు విసర్జించబడుతున్నాయా, లేదా అని ఎంత మంది ఆలోచిస్తారు? నిజానికి, అనేక రుగ్మతలకు ఆరంభ దశ, మూలకారణం మలబద్దకమే. శరీరంలోని ఇతర జీవక్రియల్లాగే జీర్ణక్రియ, విసర్జన క్రియలు కూడా సహజంగా సాగిపోవాల్సినవే. కానీ, కొన్నిసార్లు ఎక్కడో తేడా వస్తుంది. ఆ వెంటనే సహజ ధర్మాలన్నీ కుంటుబడతాయి. ఈ స్థితిలో ఎక్కువ మందిని వేధించే ఒక ప్రధాన సమస్య మలబద్ధకం. ఈ సమస్య దీర్ఘకాలికంగా ఉంటే శరీరం విషతుల్యం కావడం, ఆ తర్వాత నిరంతరం రోగగ్రస్థం కావడం ఖాయం.

ఎందుకొస్తుందీ సమస్య?

మలబద్ధకం రావడానికి గల కారణాలు ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉండవచ్చు. అయితే మౌలికంగా, అత్య?ధికుల్లో అజీర్తి ఒక ప్రధాన కారణం. నిజానికి, అజీర్తి, మలబద్ధకం పరస్పరం విడదీయరాని సమస్యలు. సాధారణంగా ఒకటి లేకుండా మరొకటి ఉండదు. జీర్ణప్రక్రియకు జఠర రసమూ, జఠరాగ్ని ప్రధానమని మన ఆయుర్వేద, సిద్ధ, యునాని వైద్యాలు చెబుతాయి. ప్యాంక్రియాస్ ప్రధాన ప్రక్రియ ఇన్సులిన్ ఉత్పత్తి అని చాలామంది అనుకుంటారు. వాస్తవానికి మనం తినే ప్రధాన పోషక పదార్థాలు జీర్ణం కావడానికి కావలసిన ఎంజైములన్నీ ప్యాంక్రియాసే ఉత్పత్తి చేస్తుంది. పిండి పదార్థాన్ని అమైలేస్, కొవ్వులను లిపేస్, వృక్ష సంబంధ పీచును సెల్యులేస్, మాంసకృత్తులను ప్రొటియేస్, పంచదారను ఇన్సులిన్ అనే పాంక్రియాస్ ఎంజైములు జీర్ణం చేస్తాయి. మనం తిన్న ఆహార పదార్థాల నిష్పత్తులకు సరైన మోతాదుల్లో పైన వివరించిన ఎంజైములు జీర్ణప్రక్రియకు లభించనప్పుడు ఆహారం పూర్తిగా జీర్ణం కాకుండానే చిన్న పేగులోంచి వెళ్తుంది. పెద్దపేగులో అది మురుగుతుంది. కుళ్లుతుంది. అపానవాయువు ఉత్పత్తి అవుతుంది. కడుపు ఉబ్బి, నొప్పి వస్తుంది. ఈ సమస్యకు కొందరు, భోజనం చేసిన ప్రతిసారీ పాంక్రియాటిక్ ఎంజైము కాప్సుల్స్ వాడుతూ ఉంటారు. వీటివల్ల కలిగేది తాత్కాలిక ఉపశమనమే. నిజానికి, మనం తీసుకునే ఆహారంలో ప్రధాన సూక్ష్మపోషక పదార్థాలు సరైన మోతాదులలోనూ, నిష్పత్తుల్లోనూ ఉండేలా చూసుకోవడమే దీనికి శాశ్వత పరిష్కారం.

చూర్ణాలతో ఎంత కాలం?

మలబద్ధకం సమస్యతో దీర్ఘకాలికంగా బాధపడుతున్న వారిలో కొందరు త్రిఫల చూర్ణ, కాయచూర్ణ, ఇసబ్‌గోల్ లాంటి విరోచన కారక ఔషధాలు వాడుతూ ఉంటారు. వీటిని వారానికి రెండు మూడుసార్లయినా వేసుకోనిదే కొందరికి పొట్ట మామూలుగా ఉండదు.

మరికొందరికైతే రోజూ వేసుకుంటే తప్ప ఆ బాధ నుంచి బయటపడరు. వీటిని వాడకతప్పని అత్యవసర పరిస్థితులు అప్పుడప్పుడు ఉంటే అదంత సమస్య కాకపోవచ్చు. కానీ వీటిని ప్రతిరోజూ వాడటం వల్ల అవి పేగుల సహజ ప్రక్రియలను కుంటుపరిచి, సమస్యను దీర్ఘకాలికమూ, జటిలమూ చేస్తాయి.

జీవనశైలిలో మార్పులు

శరీరానికి అవసరమైన మేర నీరు తాగడంతో పాటు, పీచు పదార్థమున్న ఆహార పదార్థాలకు ప్రాధాన్యమివ్వడం చాలా అవసరం. ఆకు కూరల్ని కాయ కూరల్ని అతిగా ఉడికించడం వల్ల వాటిని తీసుకున్న ప్రయోజనం కూడా ఉండదు. అవసరమైన ఆహార పానీయాలతో పాటు, రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా తప్పనిసరి.

వైద్య చికిత్సలు

ఎంత దీర్ఘకాలికంగా వేధిస్తున్న మలబద్ధకాన్నయినా మూలికా వైద్యం శాశ్వతంగా నయం చేస్తుంది. నిరంతరం విరేచనకారక ఔషధాలు వాడే అవసరం లేకుండా, మూడు నుంచి నాలుగు మాసాల కాలంలో నిశ్చితంగా, శాశ్వతంగా నయం అవుతుంది. ఔషధ మిళిత యాపుల్ సిడార్ వెనిగర్ వాడితే, పొటాషియం లవణాలను, విటమిన్లను, ఎంజైములను, ఖనిజాలను, అమినో యాసిడ్లను అందిస్తుంది. ఆల్ఫాల్ఫా గింజల కషాయం అత్యంత బలవర్ధకం. అనేక జీర్ణవాహిక వ్యాధులు, కీళ్ల నొప్పులను ఇది ఒక్కటే నయం చేయగలదు. సాధారణ వైద్య చికిత్సలతో పాటు ఆయా వ్యక్తుల శరీర ధర్మాన్ని, అప్పటిదాకా వారు అనుసరిస్తూ వస్తున్న జీవనశైలిని పరిశీలించి తదనుగుణమైన చికిత్సలను మూలికా వైద్యం అందిస్తుంది.

## బ్లాక్ బీన్ సూప్‌తో బరువు తగ్గుతారా?



బరువు తగ్గడానికి భోజనానికి బదులుగా బ్లాక్‌బీన్ సూప్ తీసుకోవచ్చా? బ్లాక్‌బీన్ సూప్ ఎలా తయారుచేస్తారు?

-నవీన్

సాధారణంగా బరువు తగ్గే డైట్ ప్లాన్‌లో ఉన్నప్పుడు భోజనానికి బదులుగా ఇతర ఆహారపదార్థాలను తీసుకోవడం మామూలే. ఆ విధంగా చూస్తే భోజనానికి బదులుగా బ్లాక్‌బీన్ సూప్ తప్పకుండా తీసుకోవచ్చు. డైట్ ప్లాన్‌లో ఉంటే ప్రోటీన్లు, పిండి పదార్థాలు, విటమిన్స్, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని ఎంచుకుంటారు. ఉదాహరణకు బ్లాక్‌బీన్ సూప్, చికెన్ సూప్, గుడ్డు ఆకుకూరలు కలిపిన ఆమ్లెట్... ఇలా సింగిల్ రెసిపీని బోజనానికి బదులుగా తీసుకోవడం వల్ల బరువు సులువుగా తగ్గుతారు. పోషక లోపం లేకుండా ఉంటుంది. మీరడిగిన బ్లాక్‌బీన్ సూప్‌ను ఈ విధంగా తయారుచేసుకోవాలి.

అరకప్పు బ్లాక్ బీన్స్ నానబెట్టి, ఉడకబెట్టి గ్రైండ్ చేసుకోవాలి. ఒక టమోటోను కూడా గ్రైండ్ చేసుకోవాలి. బాణలి పొయ్యి మీద పెట్టి అందులో ఒక టీ స్పూన్ వెన్న వేసి, వేడి అయిన తర్వాత కొద్దిగా కీర దోస ముక్కలు, స్వీట్‌కార్న్, కొద్దిగా జీలకర్ర పొడి, కారం, ఉప్పు వేసి రెండు నిమిషాల పాటు ఉడకనివ్వాలి. నీళ్లు పోసి వేడి చేయాలి. గ్రైండ్ చేసి పెట్టుకున్న బ్లాక్‌బీన్, టమోటో గుజ్జు వేసి మందంగా క్రీమీ సూప్ వచ్చేదాకా ఉడకనివ్వాలి. పొయ్యి మీద నుంచి దించే ముందు కొత్తిమీరతో అలంకరిస్తే బ్లాక్‌బీన్ సూప్ రెడీ. ప్రతిరోజూ ఒక పూట భోజనానికి బదులుగా దీన్ని తీసుకుంటే తప్పకుండా బరువు తగ్గుతారు. ఈ సూప్‌ను అన్ని వయసుల వారూ తీసుకోవచ్చు. మధుమేహం, బీపీ, థైరాయిడ్ ఉన్న వారు కూడా బ్లాక్‌బీన్ సూప్ భేషుగ్గా తాగొచ్చు.



ఎంత స్థూలకాయం ఉంటే మాత్రం... ఎవరి శరీరాన్ని వాళ్లే మోసుకుంటారు తప్ప.. ఎదుటి వాళ్లేమీ మోయరు. అయినా "ఏమిటి విత్రమా! అలా పెంచేస్తున్నావ్! శరీరాన్ని పట్టించుకోవడం పూర్తిగా మానేశావిటి?'' ఇలా ఏదో అనేస్తారు. ఎవరికి మాత్రం స్లిమ్‌గా ఉండాలని ఉండదు. కాకపోతే కొంతమంది ఆ విషయంలో బాగా నిర్లక్ష్యంగా ఉండిపోతారు. కొన్నాళ్ళకు ఆ స్థూలకాయం కూడా అలవాటైపోతుంది! ఈ సమస్యను ఎక్కువ కాలం నిర్లక్ష్యం చేస్తే, అధిక రక్తపోటు, మధుమేహం, మోకాళ్లనొప్పులే కాదు ఒక దశలో అంతకన్నా తీవ్రమైన రుగ్మతలే తలెత్తుతాయి. అవలీలగా బరువు తగ్గిపోయే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అంటే.. ఏ మార్గమైనా ఏదో చాక్లెట్ తినేసినంత సులువుగా మాత్రం ఉండదు. నియమిత ఆహారం, నిరంతర వ్యాయామం, అవసరమైన వైద్య చికిత్సలు- ఈ మూడు విషయాల్లో శ్రద్ధ వహించాల్సిందే!!

ఎందుకీ స్థూలకాయం?

అవసరానికి మించి తినేయడం, శరీర శ్రమ బొత్తిగా లేకపోవడం, హార్మోన్, థైరాయిడ్ గ్రంధి తాలూకు సమస్యలు- స్థూలకాయానికి దారితీసే ప్రధాన కారణాలు ఇవే! మాంసాహారమే అని కాదుశాకాహారమైనా అవసరానికి మించి తీసుకుంటే అది కొవ్వుగా మారి శరీరంలో నిలిచిపోతుంది. కొవ్వు పదార్థాలను అధికంగా తీసుకుంటే స్థూలకాయం తప్పనిసరి. అందుకే బరువు పెరుగుతున్న వారిని పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఆకు, కూరగాయలు తీసుకోవాలి. అయితే, అవసరానికి మించి తీసుకుంటే కూరగాయలైనా కొవ్వుగానే మారతాయి. పండ్లరసం కూడా ఇందుకు మినహాయింపు కాదు.

థైరాయిడ్ సమస్యలు

స్థూలకాయానికి అతిగా ఆహారం తీసుకోవడం ఒక్కటే కారణం కాదు. థైరాయిడ్ గ్రంధి తక్కువగా పనిచేసినప్పుడు కూడా శరీరం లావెక్కుతుంది. ఈ స్థితిలో థైరాయిడ్ సమస్యకు చికిత్స తీసుకోవాలి. కేవలం ఆహార నియమాలు పాటించడం వల్ల ప్రయోజనం ఉండదు. స్త్రీలలో రుతుక్రమం నియమిత కాలంలో లేకపోవడానికి కూడా థైరాయిడ్ గ్రంథి లోపాలే కారణం. ఈ రుతు సమస్యలను నిర్లక్ష్యం చేస్తే క్రమంగా అది కూడా స్థూలకాయానికి దారితీస్తుంది. అందువల్ల స్థూలకాయానికి హార్మోన్ లోపాలు కారణమో, లేక అధిక ఆహారం కారణమో ముందు తెలుసుకోవాలి. స్థూలకాయంతో వచ్చే సమస్యల్లో గుండె జబ్బులు ప్రధానం. వీటికి తోడు అధిక రక్తపోటు, మధుమేహ సమస్యలు కూడా వస్తాయి. దీనివల్ల కొలెస్ట్రాల్ పెరిగిపోయి, గుండె రక్తనాళాల్లో ఆటంకాలు ఏర్పడతాయి. అధిక బరువు కారణంగా కీళ్ల మీద భారం పెరిగి కీళ్లనొప్పులు మొదలవుతాయి. శారీరక సమస్యలే కాదు వీరు మానసిక ఒత్తిళ్లకూ లోనవుతారు.

అతి ఎప్పుడూ ముప్పే!

ఆహారం విషయంలో రెండు విపరీత ధోరణులు కనిపిస్తాయి. అతిగా తినేవారు ఒక వర్గమైతే, అతిగా తిండి తగ్గించేవారు మరో వర్గం. బరువును తగ్గించుకునే యత్నంలో కొందరు కనీస ఆహారం కూడా తీసుకోరు. తీసుకున్న ఆహారం జీర్ణమయ్యేలా వ్యాయామం చేయాలే గానీ, ఆహారాన్ని అమితంగా తగ్గించడం సరికాదు. దీనివల్ల శరీరంలో మెగ్నీషియం, పొటాషియం, సోడియం ఫ్లోరైడ్లు, గ్లూకోజ్ తగ్గిపోతాయి. కాళ్లు లాగడం, ఒంటి నొప్పులు వస్తాయి.

కనీస స్థాయి తగ్గకుండా..

బరువు తగ్గడానికి కొందరు మరీ తక్కువగా ఆహారం తీసుకుంటూ, విపరీతంగా వ్యాయామం చేస్తారు. దీనివల్ల శరీరంలో గ్లూకోజ్ పరిమాణం పడిపోతుంది. రక్తహీనత ఏర్పడుతుంది. ఏ కాస్త జబ్బు చేసినా గ్లూకోజ్, రక్తం ఎక్కించవలసిన అవసరం ఏర్పడుతుంది. నరాలు బలహీనమవుతాయి. ఫలితంగా ఏకాగ్రత, జ్ఞాపక శక్తి తగ్గిపోతాయి. నిద్రలేమి ఏర్పడుతుంది. కాళ్లూ చేతుల్లో తిమ్మిర్లు, నొప్పులు తలెత్తుతాయి. మొత్తంగా జీవనసామర్థ్యమే తగ్గిపోతుంది. ఎవరైనా చాలా వేగంగా బరువు తగ్గిపోవాలనుకోవడం ప్రమాదకరం. 15 రోజులకు 500 గ్రాముల కన్నా బరువు తగ్గకూడదు. వ్యక్తి ఎత్తును అనుసరించి అతని బరువు ఉండాలి. ప్రతి అడుగు ఎత్తుకూ పదికిలోల బరువు ఉండడం ఆరోగ్యరీత్యా సరియైనది. ఉదాహరణకు 6 అడుగుల వ్యక్తి 60 కి లోల బరువు ఉండాల్సిందే.

ఆహారం... వ్యాయామం

స్థూలకాయం తగ్గడమన్నది దాదాపు 60 శాతం ఆహార, వ్యాయామాల మీదే ఆధారపడి ఉంటుంది. మందుల ప్రభావం మిగతా 40 శాతం మాత్రమే. ఇతర వైద్య విధానాల్లో కొందరు ఆకలి తగ్గిపోయే మందులు కూడా ఇస్తారు. తీసుకునే ఆహారం తగ్గిపోవడం వల్ల బరువు తగ్గిపోవచ్చు. కానీ ఈ విధానం వల్ల కొంతకాలం తరువాత కొత్త సమస్యలు తలెత్తుతాయి. అందుకే ఆకలి తగ్గించడం కాకుండా, కొవ్వు శరీరంలో ఇమడకుండా చేసే మందులకు హెూమియో ప్రాధాన్యమిస్తుంది. శరీరంలో నిలబడలేని కొవ్వు, విసర్జన ద్వారా బయటికి వెళ్లిపోతుంది. ఫైటోలక్కాబర్రి, ఫ్యూకస్ వంటి మందులు ఇలా పనిచేస్తాయి. స్థూలకాయ నియంత్రణలో ఆహారం, వ్యాయామం, వైద్యచికిత్స- ఈ మూడింటికీ సమాన ప్రాధాన్యం ఉంది. అందుకే వైద్య చికిత్స తీసుకుంటూనే అవసరమైన ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం కూడా చెయ్యాలి. అప్పుడే స్థూలకాయాన్ని విజయవంతంగా తగ్గించవచ్చు.

థైరాయిడ్ చికిత్సలు

థైరాయిడ్ గ్రంధి హార్మోన్లను సరిగా ఉత్పత్తి చేయలేనప్పుడు స్థూలకాయం వచ్చేస్తుంది. దీనికి వైద్య చికిత్సలే పరిష్కారం. హెూమియోలో హార్మోన్ లోపాలను సవరించడానికి కృత్రిమంగా హార్మోన్ మాత్రలు ఇవ్వడం ఉండదు. హార్మోన్లను ఉత్పత్తి చేసేలా థైరాయిడ్ గ్రంథిని చైతన్యపరిచే మందులు ఇస్తాం. గర్భాశయం తొలగించిన కొంత మంది స్త్రీలలో కూడా హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఇది కూడా స్థూలకాయానికి దారితీస్తుంది. అందుకే తిరిగి ఆ సమతుల్యతను నిలబెట్టే వైద్య చికిత్సలు తీసుకోవాలి. సిబియా వంటి మందులు ఈ విషయంలో బాగా పనిచేస్తాయి. కాకపోతే ఈ మందులను హెూమియో వైద్యుల పరిరక్షణలోనే తీసుకోవాలి.

# ఇది భారీ సమస్య



భారీ కాయం బలం కాదు...బలహీనతలకు మూలం, రుగ్మతలకు నిలయం. పిల్లల నుంచి పెద్దల వరకూ అన్ని వయసులవారినీ వేధిస్తున్న జాడ్యం స్థూలకాయం. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా శరీరాన్ని కబళించి, ఆరోగ్యాన్ని అధఃపాతాళానికి తోసేస్తుంది. కాబట్టి 'ఒబేసిటీ'కి గురికాకుండా ఉండాలంటే, తీసుకునే క్యాలరీల మొదలు సాగించే జీవనశైలి వరకూ అన్ని విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి. ఒంట్లో అవసరానికి మించి కొవ్వు పేరుకుపోవటమే ఒబేసిటీ...స్థూలకాయం! సాధారణంగా ఈ కొవ్వు పొట్ట భాగంలో (ఇంట్రా విసెరల్), చర్మం కింద...పిరుదులు, చేతులు, మెడ, తొడల్లో (ఎక్స్‌ట్రా విసెరల్) పేరుకుంటూ ఉంటుంది. అయితే ఇలా కొవ్వు పేరుకుని లావుగా తయారయ్యే పరిస్థితి 'ఒబేసిటీ'... డిజార్డర్ కాదు, అదొక డిసీజ్.

ముద్దుగా, బొద్దుగా వద్దే వద్దు!

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 170 మిలియన్ల మంది పిల్లలు ఒబేసిటీతో బాధపడుతున్నారు. వీళ్లంతా 18 ఏళ్ల లోపువారే! పిల్లలు ముద్దుగా కనిపించాలంటే బొద్దుగా ఉండాలని తల్లులు కోరుకోవటం సహజమే! అందుకోసం ప్రేమతో కోరినవన్నీ తినిపిస్తుంటారు. వెంటపడి, బుజ్జగించి పిల్లల చేత బలాన్నిచ్చే పదార్థాలన్నీ ఓ పట్టు పట్టిస్తూ ఉంటారు. పిల్లల్లో ఒబేసిటీకి ఇదొక కారణమైతే, పిల్లలు తమంతట తాముగా ఎక్కువ కొవ్వులుండే పదార్థాల్ని కొనుక్కుని తింటూ ఉండటం మరొక కారణం. సెడెంటరీ లైఫ్ స్టయిల్: అంటే ఆట్టే శారీరక వ్యాయామం లేకుండా ఖాళీగా కూర్చొని గడిపే జీవనశైలి కూడా ఓ కారణం. అందుకే, అమెరికన్ పీడియాట్రిక్ అసోసియేషన్ పిల్లలు టీవీలు, వీడియో గేమ్స్ చూసే సమయాన్ని రెండు గంటలకే పరిమితం చేసింది. అంతకుమించితే సెడెంటరీ లైఫ్ స్టయిల్‌కు అలవాటుపడి పిల్లలు ఒబేసిటీకి గురవుతారనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ వాదన. కానీ పిల్లల్లో ఈ లెక్కలు తప్పుతున్నాయి. గంటల తరబడి టీవీలకు అతుక్కుపోయి కూర్చోవటం వల్ల శరీరంలోకి చేరే క్యాలరీలు ఖర్చయ్యే అవకాశం లేక కొవ్వుగా మారుతున్నాయి.

ఎద్దల పర్యవేక్షణ కొరవడటం: పిల్లలు ఏం తింటున్నారు? ఎప్పుడు తింటున్నారు? ఎలా తింటున్నారు? అనే విషయాలను పెద్దలు పట్టించుకోకపోవటం కూడా చైల్డ్ ఒబేసిటీకి మరో ప్రధాన కారణం.

గ్రంథుల్లో సమస్యలు: థైరాయిడ్, పిట్యూటరీ గ్రంథుల్లో సమస్యలున్నా పిల్లలు తేలికగా బరువు పెరుగుతారు. ఈ రుగ్మతలు వంశపారంపర్యంగా పిల్లలకు సంక్రమిస్తూ ఉంటాయి. ఈ సమస్య సంక్రమించిన పిల్లలు ఒక వయసుకి చేరుకునేసరికి హఠాత్తుగా, అతి తక్కువ కాలంలోనే లావైపోతారు.

హైపర్ ఇన్సులిజం: ఇది ఇన్సులిన్ రెసిస్టెన్స్ ఉన్న మధుమేహం. ఈ సమస్య ఉన్న పిల్లలు కూడా కారణం లేకుండానే లావైపోతారు. వీళ్ల మెడ, చేతులు, కాళ్ల దగ్గర మడతల్లో నల్లని చారికలు ఏర్పడతాయి.

మెదడులో కణుతులు: క్యాన్సర్ కాని కొన్ని కణుతులు మెదడులోని హైపోథాలమస్ ప్రాంతంలో పెరిగినా పిల్లలు ఒబేస్ గా తయారవుతారు. ఈ సమస్య ఉన్నప్పుడు ఆకలి తీరిన సమాచారం మెదడుకు అందక పిల్లలు ఆపకుండా తింటూనే ఉంటారు. వీళ్లలో ఆకలి అతిగా ఉంటుంది.

పిల్లల్లో ఒబేసిటీని ఇలా కనిపెట్టొచ్చు

లావుగా కనిపించటంతోపాటు పిల్లల్లో ఒబేసిటీ రుగ్మతను ఈ కింది లక్షణాల ఆధారంగా గుర్తించవచ్చు.

శరీరాన్ని బలంగా లాగుతున్నట్టు నడవటం

నిద్రలో గురక.

నిద్రలో ఊపిరి అందక హఠాత్తుగా లేచి కూర్చోవటం

స్లీప్ ఆప్నియా వల్ల మెదడుకు ఆక్సిజన్ సరఫరా తగ్గి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గిపోవటం

ఆయాసం

ఎక్కువ సమయం విశ్రాంతికే కేటాయించటం

చికిత్స సులువే!

పిల్లల్లో అధిక బరువు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించాలి. బాడీమాస్ ఇండెక్స్ (బిఎమ్ఐ) ఆధారంగా వైద్యులు పిన్నవయస్కులో ఒబేసిటీని లెక్కించి, అందుకు కారణాల్ని అన్వేషిస్తారు. హార్మోన్లలో అవకతవకలు, మెదడులో కణుతులు మొదలైనశారీరక సమస్యలు కారణమైతే వాటిని సరిదిద్దే చికిత్స అందిస్తే సరిపోతుంది. అలాకాకుండా ఎలాంటి ఆరోగ్య సమస్య లేకుండా పిల్లలు లావుగా తయారైతే, జీవనశైలి, ఆహారపుటలవాట్లలో మార్పులు చేసుకుని, వ్యాయామంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

పెద్దల పర్యవేక్షణ, జాగ్రత్త అత్యవసరం

పిల్లల ఆహార శైలికి పెద్దలదే బాధ్యత. వాళ్లకు సమయానికి ఆహారాన్ని అందించటంతోపాటు తినే ప్రతి పదార్థంలో ఉండే పోషకాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించాలి. వాటితోపాటు...

కుటుంబమంతా కలిసి భోజనం చేసేలా ప్లాన్ చేసుకోవాలి. ఈ అలవాటు వల్ల పిల్లల ఆహారపుటలవాట్లను గమనించే వీలుంటుంది. ఏది తక్కువ తినాలో, ఏది ఎక్కువ తినాలో పిల్లలకు చెప్పగలిగే వీలుంటుంది.

ఎటువంటి పరిస్థితిలోనూ ఇంట్లో జంక్ ఫుడ్‌కి స్థానం కల్పించకూడదు.

శీతల పానీయాల్లో చక్కెర స్థాయి ఎక్కువ కాబట్టి పిల్లలకు వాటి బదులుగా తాజా పళ్ల రసాలు అలవాటు చేయాలి.

ప్యాకేజ్‌డ్ ఫుడ్ పూర్తిగా మాన్పించాలి.

ఆన్‌లైన్‌లో ఆహారం ఆర్డర్ ఇచ్చి ఇంటికి తెప్పించుకుని తినే అలవాటు పెద్దలు మానుకోవాలి.

పిల్లల లంచ్ బాక్స్ ఇంటి నుంచే వెళ్లాలి.

ఉదయం అల్పాహారం తినిపించకుండా గ్లాసు పాలు తాగించేసి, పిల్లల్ని బడులకు పంపకూడదు.

స్నేహితుల సాంగత్యం ఎలాంటిది? పిల్లలు ఎలాంటి పరిసరాల్లో ఎక్కువ సమయం గడుపుతున్నారనేది పెద్దలు గమనిస్తూ ఉండాలి.

జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలు, పోషకాహారం వల్ల ఒరిగే ఆరోగ్యపరమైన ప్రయోజనాలను పిల్లలకు వివరించాలి.

యుక్తవయసు ఉద్యోగుల్లో ఒబేసిటీ

పాతికేళ్లకే వేలల్లో జీతం, లగ్జరీ లైఫ్ స్టయిల్ గడిపే యంగ్ ఎంప్లాయిస్ కూడా ఒబేసిటీ బారిన పడుతున్నారు. గంటలతరబడి కంప్యూటర్ల ముందు కూర్చుని పనిచేయటం, నిద్ర, ఆహార వేళలు అస్తవ్యస్తమవటం, అందుబాటులో ఉన్న ఆహారంతో సర్దుకుపోవటం, శారీరక వ్యాయామం లోపించటం... ఇలా చెప్పుకుంటూపోతే యుక్త వయస్కులైన ఉద్యోగుల్లో ఒబేసిటీకి కారణాలు బోలెడన్ని. ఈ కోవకు చెందిన వ్యక్తులు సాధారణంగా ఉదయం అల్పాహారాన్ని మానేసి నేరుగా మధ్యాహ్నం భోజనం చేసేస్తూ ఉంటారు. ఇది కూడా అధిక బరువుకు ప్రధాన కారణమే! శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్, చీజ్, నెయ్యితో తయారైన పదార్థాలు తినటం మొదలైన అలవాట్లు మానుకోవాలి.

రోజు మొత్తంలో కనీసం 30 నిమిషాలపాటైనా వ్యాయామం చేయగలిగితే ఒబేసిటీ దరి చేరకుండా ఉంటుంది.

ఒకవేళ వ్యాయామం కోసం సమయాన్ని కేటాయించలేని వాళ్లు పని చేసే ప్రదేశంలోనే రెండు, మూడు అంతస్తులు ఎక్కి దిగటం చేయాలి.

కుర్చీలో కూర్చునే చేసే కొన్ని వ్యాయామాలను అలవాటు చేసుకోవాలి.

ప్రతి రెండు గంటలకోసారి కుర్చీ నుంచి లేచి కనీసం 10 నిమిషాలపాటైనా నడుస్తూ ఉండాలి.

ఆడవాళ్లు లావెందుకు అవుతారు?

పెళ్లైతే ఒళ్లొస్తుంది అంటూ ఉంటారు. కానీ పెళ్లయ్యాక ఒళ్లు ఎందుకొస్తుంది? అవసరానికి మించి తినటం వల్లే ఒళ్లు వస్తుందనే వాస్తవాన్ని ఎవరూ గ్రహించరు. పెళ్లి వరకూ సన్నజాజి మొగ్గలా ఉండి, పెళ్లయ్యాక విపరీతంగా లావైపోయే మహిళలున్నారు. సిజేరియన్ సర్జరీ అయ్యాక ఒళ్లొచ్చేసిందని బాధపడే ఆడవాళ్లు ఉన్నారు. కానీ బరువు పెరగటానికి వీటికి సంబంధమే లేదు. గర్భంతో ఉన్నప్పుడు కొవ్వు పట్టడానికి వీలుండే ఆహారం తీసుకోవటం, ప్రసవమయ్యాక పాలు తగ్గుతాయేమోననే భయంతో ఆహారం ఎక్కువగా తినటం వల్ల మహిళలు అధిక బరువు పెరుగుతారు. ఇక సర్జరీ జరిగితే మంచానికే పరిమితమై ఒబేసిటీకి గురవుతారు. ఈ కారణాలే కాకుండా హైపో థైరాయిడ్ బారిన పడినా మెటబాలిజం తగ్గి శరీర బరువు పెరుగుతారు. ఒబేసిటీకి గురవకుండా, శరీర బరువు అదుపులో ఉంచుకోవటానికి మహిళలందరూ కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అవేంటంటే...

ప్రతి ఆరు నెలలకోసారి బాడీ మాస్ ఇండెక్స్ పరీక్షించుకుంటూ ఉండాలి. అది 40కి చేరుకుంటుందంటే బరువు పెరగకుండా చూసుకోవలసిన సమయం ఆసన్నమైందని అర్థం.

35 ఏళ్లు దాటిన ప్రతి మహిళా థైరాయిడ్ పరీక్ష చేయించుకోవాలి. హైపో థైరాయిడ్ ఉంటే మందులు వాడుతూ, వైద్యులు చెప్పిన నియమాలు పాటించాలి.

ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరి. మెనోపాజ్‌కు గురైన మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలి. డిప్రెషన్ లాంటి మానసిక సమస్యలను సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోవాలి.

ప్రొటీన్లు, పీచు ఎక్కువగా...పిండి పదార్థాలు తక్కువగా ఉండే ఆహారాన్ని ఎంచుకోవాలి.

బాడీ మాస్ ఇండెక్స్

ఎత్తు, బరువులను బట్టి బిఎమ్ఐ లెక్కిస్తూ ఉంటారు. ఆరోగ్యకరమైన వ్యక్తి బిఎమ్ఐ 40 లోపే ఉండాలి. ఈ పరిధి దాటితే ఒబేస్, సూపర్ ఒబేస్, సూపర్ సూపర్ ఒబేస్‌లుగా వైద్యులు వర్గీకరిస్తారు. ఈ బిఎమ్ఐ పిల్లలకు వర్తించదు. వాళ్లలో ఎదుగుదల కొనసాగుతూనే ఉంటుంది కాబట్టి ఈ లెక్కల ప్రకారం వాళ్లని వర్గీకరించటం సరికాదు. అయితే పిల్లల్లో కూడా ఇప్పుడు బిఎమ్ఐ 40 దాటిపోతోంది. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించాలి. అలాగే యుక్త వయసుకు చేరుకుని శరీరంలోని అన్ని అవయవాలు పూర్తిగా ఎదిగిన వాళ్లలో కూడా బిఎమ్ఐ 40కి మించితే చికిత్స తీసుకోవాల్సిందే!

డిప్రెషన్‌తో ఒబేసిటీ

డిప్రెషన్ కూడా ఒబేసిటీకి దారి తీయొచ్చు. డిప్రెషన్‌ను నుంచి బయటపడే మార్గం తెలియక, ఆహారాన్ని ఆఖగా తినేసి సంతృప్తి పడే అలవాటు క్రమేపీ ఒబేసిటీకి దారి తీస్తుంది. కడుపు నిండిన వెంటనే అందే సంతృప్తి వల్ల ఈ కోవకు చెందిన వ్యక్తులు ఆ సంతృప్తికి వ్యసనపరులుగా మారి ఆహారం మీద అపేక్ష పెంచుకుంటారు. దాంతో ఆకలితో సంబంధం లేకుండా తింటూనే ఉంటారు. ఫలితంగా అధిక క్యాలరీలు శరీరంలో కొవ్వుగా పేరుకుపోతాయి. ఈ సమస్యను సకాలంలో గుర్తించి డిప్రెషన్‌కు కారణాన్ని కనిపెట్టి సరిదిద్దగలిగితే అంతా సర్దుకుంటుంది. ఈమధ్య కాలంలో పిల్లల్లో కూడా డిప్రెషన్ రిలేటెడ్ ఒబేసిటీ కనిపిస్తోంది. బొద్దుగా ఉన్న పిల్లలకు స్కూళ్లలో తోటి పిల్లల హేళనలు తప్పవు. దాంతో పిల్లలు ఆత్మ న్యూనతకు లోనై ఒంటరులుగా తయారవుతారు. ఆ ఒంటరితనాన్ని పోగొట్టుకోవటం కోసం ఆహారంతో స్నేహం చేస్తారు. పొట్ట నిండగానే విజయం సాధించినంత ఆనందపడిపోతారు. ఈ ప్రవర్తనను కూడా పెద్దలు సకాలంలో గుర్తించి, పిల్లలతో మాట్లాడి, తోడ్పాటు అందించగలిగితే ఒబేసిటీని ప్రారంభంలోనే నియంత్రించవచ్చు.

# సినిమాస్కోప్

## మళ్ళీ గ్యాప్ రాకుండా జాగ్రత్త పడుతున్న బన్నీ..!



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ – దర్శకుడు సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న హ్యాట్రిక్ మూవీ "పుష్ప". కరోనా కారణంగా గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన షూటింగ్ ఇటీవలే తిరిగి ప్రారంభించారు. తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లి దట్టమైన అభయారణ్యంలో ఈ మూవీ షూటింగ్ చేశారు. అయితే కోవిడ్ ప్రభావం వల్ల 'పుష్ప' షూటింగ్ కి మళ్ళీ బ్రేక్స్ పడ్డాయని తెలుస్తోంది. ప్రస్తుతం నిహారిక పెళ్లి కోసం రాజస్థాన్ లో ఉన్న బన్నీ.. వీలైనంత త్వరగా ఈ చిత్రీకరణ రీ స్టార్ట్ చేయాలని భావిస్తున్నాడట. ఇప్పటికే అనేక కారణాలతో లేట్ అవుతూ వచ్చిన ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్‌ని శరవేగంగా పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారట. నిహారిక రిసెప్షన్ అయిన వెంటనే బన్నీ 'పుష్ప' షూటింగ్ లో పాల్గొనే అవకాశం ఉందని అంటున్నారు. గంధపు చెక్కల స్మగ్లింగ్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్ర షూటింగ్ ఎక్కువ భాగం అడవుల్లో జరగనుంది. ఇందులో బన్నీ 'పుష్ప రాజ్' అనే లారీ డ్రైవర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదలైన 'పుష్ప' ఫస్ట్ లుక్ తో అల్లు అర్జున్ గెటప్ పై క్లారిటీ వచ్చింది. ఈ చిత్రంలో బన్నీకి జోడీగా రష్మిక మందన్న నటిస్తోంది. రాక్ స్టార్ దేవీశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో రూపొందనున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ముత్యంశెట్టి మీడియా బ్యానర్స్ కలిసి నిర్మిస్తున్నాయి. 'రంగస్థలం' సినిమా తర్వాత సుకుమార్ నుంచి వస్తున్న సినిమా కావడం.. 'అల వైకుంఠపురంలో' తర్వాత బన్నీ చేస్తున్న మూవీ కావడంతో 'పుష్ప' పై భారీ అంచనాలే ఉన్నాయి.

## తారక్‌తో యంగ్ డైరెక్టర్ జాక్ పాట్?



పాన్ ఇండియా డైరెక్టర్లకు మాత్రమే ఆఫర్లు ఇస్తున్న స్టార్ హీరోలు ఒక అప్ కం డైరెక్టర్‌కి ఛాన్సివ్వడం అంటే అది మిరాకిలే. కానీ అప్పుడప్పుడు అది సాధ్యమవుతుంది. ప్రస్తుతం తారక్ ఇచ్చిన ఆఫర్ చూస్తుంటే ఇలాంటి సందేహమే వ్యక్తమవుతోంది. దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళితో ఆర్.ఆర్.ఆర్ పూర్తి చేశాక త్రివిక్రమ్ తో సినిమా కోసం సీరియస్ గా థింక్ చేస్తున్న ఎన్టీఆర్ అటుపైనా కేజీఎఫ్ డైరెక్టర్ కొరటాల లాంటి స్టార్ డైరెక్టర్లతో పని చేయాలని ఆలోచిస్తున్నాడు. సరిగ్గా ఇలాంటి సమయంలో ఓ యంగ్ డైరెక్టర్ తన స్క్రిప్ట్ వినిపించి తారక్ కి ఒప్పించారన్న గుసగుసలు వేడెక్కిస్తున్నాయ్. ఈ ఏడాది ఆరంభంలో ప్రశంసలు పొందిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ హిట్ తో పరిశ్రమలో అడుగుపెట్టిన యువ దర్శకుడు సైలేష్ కోలను వినిపించిన స్క్రిప్ట్ ఎన్టీఆర్ కి నచ్చేసిందట. సైలేష్ ఇటీవల దిల్ రాజుకు స్క్రిప్ట్ వివరించాడు. అటుపై ఆయన ఎన్టీఆర్ వద్దకు తీసుకువెళ్ళారట. స్క్రిప్ట్ విన్న తరువాత ఎన్టీఆర్ సానుకూలంగా స్పందించి ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేయాలన్న ఉత్సాహం చూపించారట. అయితే దేనికైనా స్క్రిప్ట్ పూర్తి అయ్యి అధికారికంగా ప్రకటించాకే కన్ఫామ్ చేయాల్సి ఉంటుంది. శైలేష్ కి జాక్ పాట్ తగిలేనా? అన్నది వేచి చూడాలి.

## ఒకేసారి ఇద్దరు సూపర్ స్టార్లతో మహానటికి టెన్షనే




అందాల కథానాయిక కీర్తి సురేష్ ఇటీవల టాలీవుడ్ కి దూరమైన సంగతి తెలిసిందే. పవన్ కల్యాణ్ అజ్ఞాతవాసి ఫ్లాప్ అయిన తర్వాత నాయికా ప్రధాన చిత్రాలపై దృష్టి సారించిన కీర్తి అటు హిందీ పరిశ్ర మలోనూ ఓ చిత్రానికి సంతకం చేసింది. ఈ బ్యూటీ ప్రస్తుత సన్ని వేశం పరిశీలిస్తే కీర్తి బ్యాక్ టు బ్యాక్ సూపర్ స్టార్లతో పని చేయనుంది. కీర్తి సురేష్ డిసెంబర్ – జనవరిలో దక్షిణ భారత చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు సూపర్ స్టార్లతో షూటిం గ్ ప్రారంభించి బిజీ కానున్నారు. వచ్చే నెలలో తన రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు ప్రకటించిన సూపర్ స్టార్ రజనీకాంత్ తన తమిళ – తెలుగు ద్విభాషా చిత్రీక రణను వచ్చే వారం ప్రారంభించ నున్నారు. రజనీ హైదరాబాద్ వచ్చి అన్నాతే సుదీర్ఘ షెడ్యూల్ ని పూర్తి చేయనున్నారు. డిసెంబర్– జనవరి నెలల్లో ఈ చిత్రానికి కాల్షీట్లు ఇవ్వగ లిగేలా ఇతర కమిట్ మెంట్లను షెడ్యూల్ చేయాల్సిందిగా మేకర్స్ కీర్తి సురేష్ ను కోరారు. ఈ చిత్రం లో రజనీకాంత్ సరసన నయనతార– మీనా లాంటి అగ్ర నాయి కలు నటిస్తున్నారు. వచ్చే నెలలో సూపర్ స్టార్ మహేష్ సర్కారు వారి పాట రెగ్యులర్ చిత్రీకరణ ప్రారం భం కానుండగా... కీర్తి జాయిన్ కావాల్సి ఉంటుంది. ఒకేసారి ఇరువురు సూపర్ స్టార్లకు తేదీలు కేటాయించడం కీర్తికి కాస్త టన్షనే నని చెప్పాలి. ప్రతిదీ ప్రాధాన్యతా క్రమంలో పక్కాగా ప్లాన్ చేయాల్సి ఉంటుంది.

## మోస్ట్ వాంటెడ్ జాబితాలో కియారా అద్వానీ



ప్రస్తుతం బాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ జాబితాలో కియారా అద్వానీ చేరింది అనడంలో సందేహం లేదు. ఏడాదిలో నాలుగు అయిదు పెద్ద సినిమాల్లో నటిస్తున్న కియారా అద్వానీ క్రేజ్ అంతకంతకు పెరుగుతూనే ఉంది. నటిగా మంచి ప్రతిభ కనబర్చడంతో పాటు ఎలాంటి పాత్రలను అయినా చేసేందుకు సిద్ధంగా ఉండే ఆమె తత్వం అందాల ప్రదర్శణ విషయంలో వెనక్కు తగ్గక పోవడం వల్ల ముద్దుగుమ్మ కియారా అద్వానీకి వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. తాజాగా ఈ అమ్మడు బాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ వెయిటింగ్ మూవీలో అవకాశం దక్కించుకుంది. బాలీవుడ్ ప్రేక్షకులతో పాటు యావత్ దేశ సినీ అభిమానులు ఎదురు చూస్తున్న 'క్రిష్ 4' సినిమా లో ఈమెకు అవకాశం దక్కింది. హృతిక్ రోషన్ హీరోగా రూపొందబోతున్న ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో ఆమె ఒక హీరోయిన్ గా ఎంపిక అయ్యింది. వచ్చే ఏడాది పట్టాలెక్కబోతున్న క్రిష్ 4 సినిమా కోసం ఒక హీరోయిన్ గా కృతి సనన్ ను ఎంపిక చేయడం జరిగింది. అయితే ఆమె ఇతర ప్రాజెక్ట్ లు ఉన్నాయంటూ తప్పుకోవడంతో ఆ స్థానంలో కియారా అద్వానీని ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. తెలుగులో కిరాయా అద్వానీ 'భరత్ అనే నేను' మరియు 'వినయ విధేయ రామ' సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే.

## ఆలియా ఎమోషన్‌ని తట్టుకోవడం కష్టమే



కెరీర్ ప్రారంభించిన తక్కువ సమయంలోనే అగ్ర కథానాయికల జాబితాలో చేరిపోయింది ఆలియాభట్. బాలీవుడ్ లో ఎందరు టాప్ హీరోయిన్లు ఉన్నా ఈ కుర్రబ్యూటీ ముందు దిగదుడుపే అన్నంతగా ఎదిగేసింది. ఒక్కో సినిమాకి 8–10 కోట్ల పారితోషికం అందుకునే రేంజు ఆలియాది. అలాంటి డిమాండ్ ఉన్న స్టార్ ని దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి తన ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా మూవీ ఆర్.ఆర్.ఆర్ కోసం లాక్ చేయడం ఆసక్తికరం. ఆలియా ఇప్పటికిప్పుడు వరుసగా నాలుగైదు పాన్ ఇండియా సినిమాలతో బిజీ. అయినా ఎస్.ఎస్.రాజమౌళి పీరియడ్ డ్రామా ఆర్.ఆర్.ఆర్ కి ఎలాంటి ట్రబుల్ ఇవ్వకుండా సెట్లో జాయినవుతుండడం ఆసక్తికరం. ఈ క్రేజీ మూవీ లో నటించేందుకు తిరిగి సెట్స్ కి జాయిన్ అయ్యింది. రామ్ చరణ్ ఇందులో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు గా నటిస్తుండగా.. అతడి సరసన సీత పాత్రలో నటిస్తోంది. అలియాపై కొన్ని ఎమోషనల్ సన్నివేశాలను స్టార్ డైరెక్టర్ రాజమౌళి తెరకెక్కిస్తున్నారని సమాచారం. తాజా సమాచారం ప్రకారం.. గత రాత్రి వరకు తన సోదరి నిహారికా వివాహం కోసం రాజస్థాన్ ఉదయపూర్ లో ఉన్న రామ్ చరణ్ ఈ రోజు హైదరాబాద్ చేరుకోనున్నారు. చరణ్ ఇక్కడికి చేరుకున్నాక ఎక్కువ విరామం తీసుకోకుండా సెట్లో జాయినవుతారని తెలుస్తోంది. శుక్రవారం నుండే షూట్ ను తిరిగి ప్రారంభిస్తారట. ఆలియాతో కాంబినేషన్ సన్నివేశాలను పూర్తి చేయడానికి రెడీ అవుతున్నారట. అలియా షెడ్యూల్ వచ్చే వారం వరకు ఉంటుంది. నటిస్తున్న తొలి సినిమాతోనే సత్తా చాటేందుకు ఆలియా ఎంతగానో తపిస్తోంది. ఇప్పటికే అలియా కోచ్‌ని నియమించుకుని తెలుగు నేర్చుకుంది. ఆమె తన సొంత స్వరంతో తన పాత్ర కోసం డబ్బింగ్ చెప్పుకోనుంది. ఈ ప్రతి ష్ఠాత్మక పాన్ ఇండియా మూవీతోనే దక్షిణాది చిత్ర పరిశ్రమలో అడుగు పెడుతున్న ఆలియా తనదైన ముద్ర వే యాలనుకుంటోందట. ఈ హిస్టారికల్ ఫిక్షనల్ మూవీ కోసం డివివి దానయ్య రూ .400 కోట్ల బడ్జెట్ ని వెచ్చిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఎన్టీఆర్ – ఒలీవియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## అక్కినేని హీరో మూవీ రిలీజ్ డేట్ అందుకే అనౌన్స్ చేయడం లేదా..?



యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య – నేచురల్ బ్యూటీ సాయి పల్లవి జంటగా నటిస్తున్న తాజా చిత్రం "లవ్ స్టోరీ". సెన్సిబుల్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న శేఖర్ కమ్ముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సోనాలి నారంగ్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై నారాయణదాస్ కె నారంగ్ – పుష్కర్ రామ్మోహన్ రావ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కోవిడ్ నేపథ్యంలో తిరిగి ప్రారంభమైన ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే పూర్తి చేశారు. అయితే ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా విడుదలపై ఇంతవరకు స్పష్టత రాలేదు. ఇప్పుడిప్పుడే థియేటర్స్ రీ ఓపెన్ అవుతున్న నేపథ్యంలో సంక్రాంతి కానుకగా 'లవ్ స్టోరీ' చిత్రాన్ని రిలీజ్ చేసే అవకాశం ఉందని అనుకున్నారు. అయితే సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఇంకా 'లవ్ స్టోరీ' విడుదల తేదీ ఫిక్స్ చేయలేదట. 'లవ్ స్టోరీ' చిత్రాన్ని మేకర్స్ సుమారు 35 కోట్ల ఖర్చు పెట్టి తీశారు. అంటే ఇప్పుడు ప్రాఫిట్ లో ఉండాలంటే అన్నీ రైట్స్ కలిపి 40 కోట్ల వరకు బిజినెస్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ స్థాయిలో బిజినెస్ జరగడం లేదనే టాక్ వస్తోంది. శేఖర్ కమ్ముల సినిమాలంటేనే ఏ క్లాస్ సినిమా అని ఆడియన్స్ ఫిక్స్ అవుతుంటారు. 'ఫిదా' మూవీ కూడా సాయి పల్లవి మరియు మెగా ఫ్యాన్స్ కారణంగా ఎక్కువ వసూళ్లు రాబట్టిందనే టాక్ ఉంది. అందులోనూ సాయి పల్లవి డెబ్యూ మూవీ కావడంతో కుర్రకారు ఈ చిత్రాన్ని తెగ చూశారు. కానీ ఇప్పుడు సాయిపల్లవి అంటేనే జనాలకు బోర్ కొట్టిందనే కామెంట్స్ వినిపిస్తుంటాయి. నాగ చైతన్య ఇంకా బీ సీ సెంటర్స్ లో సాలిడ్ ఓపెనింగ్స్ రాబట్టలేదు. ఈ నేపథ్యంలో 'లవ్ స్టోరీ' పరిస్థితి ఎలా ఉంటుందో అని ఫిలిం సర్కిల్స్ లో అనుకుంటున్నారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989